నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శనివారం | అక్టోబర్ 19. 2024 | www.navatelangana.com

పాలమూరు యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్‌గా జీఎన్ శ్రీనివాస్

- ఏడాదికాలంగా నిరీక్షణకు తెర
- మరో 9 వైస్ చాన్స్‌లర్ల ప్రకటన

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



ఏడాదిన్నర కాలంగా పాలమూరు యూనివర్సిటీకి వైస్‌ఛాన్సలర్‌లు లేక విద్యాసంవత్సరం మంద కోడిగా కొనసాగింది. ఇంచార్జీ వీసీలుగా ఐఏఎస్‌లను పెట్టినా పరస్థితి ఏమాత్రం చక్కబడలేదు. వీసీలు లేక పరిపాలన పరమైన అనేక సమస్యలు పరిష్కారం కాలేదు. పరిష్కారానికి నోచుకోని సమస్యలు అవినీతి అక్రమాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. వీసీలకు సంబంధించిన దస్త్రాన్ని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు పంపగా ఆయన సంతకం చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పంపారు. ప్రభుత్వం వెంటనే వీసీల నియామకం చేస్తూ...ఉత్తర్వులను జారీ చేశారు. పాలమూరు యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్‌గా జీఎన్ శ్రీనివాసులును నియమించారు. ఉస్మానియా యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్‌గా కుమార్, కాకతీయ యూనివర్సిటీకి ప్రతాప్‌రెడ్డి, మహాత్మాగాంధి యూనివర్సిటీకి అల్తాఫ్‌హూసేన్, తెలంగాణ యూనివర్సిటీ నిత్యానందరావు, శాతవాహన యూనివర్సిటీ ఉమేష్‌కుమార్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ యూనివర్సిటీ అల్దాస్ జానయ్య, కొండాలక్ష్మన్ బాపూజి తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం రాజీరెడ్డిలను నియమించారు. ఈ విషయాన్ని పాలమూరు యూనివర్సిటీ ఓఎస్‌డి మధుసుదన్ దురిరెడ్డి ధృవీకరించారు.

తెలుగు విశ్వవిద్యాలయం వీసి నియామకం పట్ల హర్షం

నవ తెలంగాణ మహబూబ్ నగర్



తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఆచార్య వెలుదండ నిత్యానందరావు నియమించడం పట్ల పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ హర్షం వ్యక్తం చేశారు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వ విద్యాలయం ఉపకులపతిగా ప్రముఖ పరిశోధకులు, రచయిత, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య వెలు దండ నిత్యా నందరావు నియమించడం ద్వారా ప్రభుత్వం సాహితీ రంగాన్ని అభినం దించినట్లు అయిందన్నారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో వివిధ హోదాల్లో పనిచేసిన నిత్యానందరావు తెలుగు సాహిత్య పరిశోధకులుగా, రచయితగా విశేష కృషి చేశారని కొనియాడారు. నిత్యానందరావు ఉమ్మడి పాలమూరు జిల్లా బిజినేపల్లి మండలం మంగనూరు గ్రామానికి చెందిన వారిని గుర్తు చేశారు.

హలోమాల.. చలో నాగర్‌కర్నూల్



నవతెలంగాణ- మహబూబ్ నగర్

మనువాద పార్టీలు మాలలకు అన్యాయం చేస్తున్నాయి మాలల సత్తా మనువాద పార్టీలకు రుచి చూపిస్తాం నాగర్ కర్నూల్ లో జరిగే భారీ బహిరంగ సభకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా లో వేలాది మంది మాల కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ పాల్గొని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్‌లో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో హలో మాల చలో నాగర్ కర్నూల్ కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాలలపైన అణిచివేయాలని చూస్తున్నారన్నారు. మనువాద పార్టీలు మాలలకు అన్యాయం చేస్తున్నాయని, మాలల సత్తా మనువాద పార్టీలకు రుచి చూపిస్తామన్నారు. నాగర్ కర్నూల్ లో జరిగే భారీ బహిరంగ సభకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా లో వేలాది మంది మాల కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మంత్రి నరసింహయ్య ,రాష్ట్ర ఉద్యోగసంగం అధ్యక్షులు డుమర్ల నిరంజన్ ,మాల మహానాడురాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానుగడ్డ యాదయ్య, తెలంగాణ మాల మహానాడు స్టేట్ కోఆర్డినేటర్ కర్ణ అధికార ప్రతినిది ఎడ్ల కృష్ణయ్య, జాతీయ మాలల ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కంచిమి గోపాల్ , మాల మహానాడు ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డబ్బా రాములు, వైస్ ప్రెసిడెంట్ బ్యాగరి శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి గోకం చెన్నయ్య, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రమాకాంత్ ,ఎంఈఓ కృష్ణ, వెంకటస్వామి,కుర్మయ్య పవన్ కుమార్ ,మాల మహానాడు ఉపాధ్యక్షులు వెంకట్ రాములు, శ్యాంసుందర్ జట్టి రాజశేఖర్ ,కాడ వెంకటేష్, సాతల శివకుమార్ ,బోయపల్లి రాజు, దాసరి సదా రాములు, తదితరులు పాల్గొన్నారు.

పోలేపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

- పోలేపల్లి గ్రామపంచాయతీలో
- రూ.1.73 కోట్ల అక్రమాలకు పాల్పడిన వైనం

నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని పోలేపల్లి గ్రామపంచాయతీలో 1.73 కోట్ల రూపాయల అక్రమాలు జరిగాయని డీఎల్‌పీఓ విచారణలో తెలింది. ఈ విషయంపై గ్రామపంచాయతీలో గతంలో పంచాయతీ కార్యదర్శి గా పనిచేసిన శివ ప్రకాష్ ను అధికారులు శుక్రవారం సస్పెండ్ చేశారు.శివ్ ప్రకాష్ ప్రస్తుతం హన్వాడ మండలంలో అమ్మపూర్‌తాండాలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు.

ప్లాట్లను వ్యవసాయ భూమిగా మార్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

- తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు ధర్నా

నవతెలంగాణ- మిడ్జిల్

మండల కేంద్రంలో రెయిన్బో వెంచర్ల 218 నుండి 222 సర్వే నెంబర్లలో వ్యవసాయ భూమిని గ్రామపంచాయతీ ప్లాట్లుగా చేసుకోవడానికి గ్రామ పంచాయతీ అనుమతి కూడా మంజూరు చేసింది కానీ కొంతమంది అధికారులు దళారులతో కుమ్మక్కై ప్లాట్లుగా చేసిన వ్యవసాయ భూమిని మళ్లీ రిజిస్ట్రేషన్ ఎలా చేశారని బీజేపీ నాయకులు రాజేశ్వర్ ,తిరుపతి, నరేందర్ అధికారుల తీరిపై మండిపడ్డారు.శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే కొంతమంది ప్లాట్లను కల్వకుర్తి రిజిస్టర్ ఆఫీస్లో విషయం చేసుకున్నారని,అధికారులు అలాంటి భూమిని ఇతరులకు ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని ప్రశ్నించారు. అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన అధికారుల పైన వారికి సహకరించిన బ్రోకర్ల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో లబ్ధిదారులతో కలిసి అందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు రమేష్ నరేష్ నాయక్, వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-మహబూబ్‌నగర్



జిల్లా కేంద్రంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఎమ్మెల్యే ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఏనుగొండ డబుల్ బెడ్రూం ఇండ్లు, మౌలాలి గుట్ట ప్రాంతంలో క్రికెట్ మైదానం,ఎర్రవల్లి తాండను కలిపి గుండేడు వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జిని, దొడ్లోనిపల్లిలో కబర్లాన్ రోడ్డు పనులను పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌తో ఆయన మాట్లాడుతూ పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మండల తహసీల్దార్ ఘన్సీరాం, నయాబ్ తహసీల్దార్ దేవేందర్, సర్వేయర్ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఐదు లక్షల మంది

ఫెన్షన్‌దారుల అరణ్యరోదన

- ఫెన్షన్‌డబ్బులతో షేర్ మార్కెట్ వ్యాపారమా ?
- ఓపీఎస్ విధానమే ... ఫెన్షన్‌దారుల జీవితాలకు శరణ్యం
- సీపీఎస్, యూపీఎస్ విధానం అప్రజాస్వామికం
- విశ్వాంత్రి ఉద్యోగులకు నష్టం కల్గిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలు
- ఆందోళనలో విశ్రాంతి ప్రభుత్వ ఉద్యోగులు




నవతెలంగాణ-మహబూబ్‌నగర్‌ప్రాంతీయప్రతినిధి

మొదటి నుంచి రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగ విరమణ పొందితే...వారికి ఓపీఎస్ విధానం వర్తించేది.ఈ విధానం ద్వారా విశ్రాంతి ఉద్యోగులకు ఎటువంటి నష్టం జరిగేది కాదు.ఈ విధానం ద్వారా రిటైర్ అయిన ఉద్యోగి చివరి నెల మూల వేతనంతొ కలిపి 50 శాతం ఫించను వస్తోంది. దీనికి బేసిక్ పే, డీఏ కలిపి ఇస్తారు. ఒక వేల ఫెన్షన్‌దారుల చనిపోతే...60 శాతం భార్యకు దక్కుతోంది. భార్య ఉద్యోగస్తురాలు అయితే... భర్తకు ఉన్న బేసిక్ పే భార్యకు వస్తుంది. దీనితో పాటు జీపీఎఫ్ రిటైర్ అయితే గ్రాట్యూటీ 16 లక్షలు వస్తోంది. ఒక వేల ఏక మొత్తంలో డబ్బులు రావాలంటే ఫెన్షన్ ఫించన్ అమ్ముకుంటే..12 లక్షలు ఇస్తారు. ఏవిధంగా చూసినా... తర్వాత వచ్చిన సీపీఎస్, యూపీఎస్ కంటే మెరుగైనదని చెప్పవచ్చు. సీపీఎస్ విధానం విశ్రాంతి ఉద్యోగులకు నష్టం కల్గిస్తోంది. ఉద్యోగి మూల వేతనం కరువు భత్యంపైన 10 శాతం జీతం నుంచి మినహాయిస్తారు. మరో 10 శాతం ప్రభుత్వం జమ చేస్తుంది.రిటైర్డ్ అయిన తర్వాత జమ చేసిన దాంట్లో 60శాతం ఉద్యోగి ఖాతాలో వేస్తారు.మిగిలిన 40 శాతం డబ్బులను షేర్ మార్కెట్‌లో ప్రభుత్వమే పెట్టుబడి పెడుతుంది.లాభాలు వస్తే.. ఇస్తారు. నష్టం వస్తే..చేతులు ఎత్తేస్తారు. ఈ విధానం వల్ల విశ్రాంతి ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారు. మూడోది యూనిఫైడ్ ఫెన్షన్ స్కీం దీనిని కేంద్రం తీసుక రావాలనే యోచనలో ఉంది. . ఈ స్కీం వల్ల విశ్రాంతి ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతారు. ఇక్కడ సీపీఎస్‌లో ఉన్నవారంతా అర్హులే. విశ్రాంతి ఉద్యోగులు చేరాలకుంటే చేరవచ్చు. బలవంతం చేయరు. ఒకసారి ఇందులో చేరితే తిరిగి వెనిక్కి వచ్చేది లేదు. ఉద్యోగంలో చేరిన తర్వాత పదేళ్లపాటు సర్వీసులో ఉంటేనే ఫెన్షన్ వర్తిస్తుంది. ఈ విధానంను ఏప్రిల్ 2025 నుండి అమలులోకి రానుంది. తెలంగాణ రాష్ట్రంలో యూపీఎస్ విధానం ద్వారా ఫెన్షన్ తీసుకునేవారు సుమారు 10 ఏళ్లపాటు సర్వీసులో ఉన్న వారికి కనీస ఫించను రూ. 10 వేలు ఉంటుంది. ఒక రోజు తగ్గినా... ఫెన్షన్ వర్తించదు.25 ఏళ్లు పూర్తి చేసిన వారికే చివరి 12 నెలల మూలవేతనం సగటులో 50 శాతం ఫిన్షన్ చెల్లిస్తారు. ఫెన్షన్ దారు చనిపోతే అతను పొందుతున్న ఫెన్షన్‌లో 60 శాతం భార్యకు ఫెన్షన్ అందజేస్తారు.ఫెన్షన్ కమ్యూటేషన్ ప్రస్తావనలేదు. భవిష్యతు పే కమీషన్ల ప్రకారం పెంపు కొనసాగింపు ఉండదు. ఇలా ఫెన్షన్‌దారులను ఇబ్బంది పెట్టే అనేక విధానాలు యూపీఎస్‌లో ఉన్నాయి. అందుకే ఉద్యోగ లోకం ఈ విధానాన్ని వ్యతిరేకిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఓపీఎస్ విదానం కింద ఫెన్షన్ తీసుకునే వారి సంఖ్య 1.50 లక్షలు, సీపీఎస్ కింద ఫెన్షన్ తీసుకునే వారు లక్ష 75 వేలకు పైగానే ఉంటారు.మరో2.50లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. మహబూ బ్‌నగర్ జిల్లాలో అందరు కలిపి 26 వేల మంది ఉంటారు. వీరంతా ఓపీఎస్ విదానం ఉండాలని కోరుకుంటున్నారు. ఓపీఎస్ విధానం ఉండాలని ఉపాధ్యా యులు, ఇతర ఉద్యోగులు కోరుతుంటే యూపీఎస్‌ను బలవంతంగా రుద్దాలని కేంద్ర ప్రభుత్వం చస్తోంది.

> కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించేది ప్రభుత్వ ఉద్యోగస్తులే. ఉద్యోగ క్రమంలో చేసిన శ్రమకు గుర్తించి వేతనంలో కొంత కోత పెట్టి ఉద్యోగ విరమణ అనంతరం ఫెన్షన్‌దారుల ఇస్తుంటారు. ఇక్కడ వృద్దుల డబ్బులతో పాలకులు కక్కుర్తి పడుతున్నారు. ఫెన్షన్‌దారుల డబ్బులను ఎలాగైనా ఎగ్గొట్టాలని బావించి యూపీఎస్ విధానాన్ని తీసుకొస్తున్నారు.రాష్ట్రంలో ఐదు లక్షల మంది ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగులకు యూపీఎస్ విధానం గొడ్డలిపెట్టుగా మారనుంది.ఓపీఎస్ ను తొలగించి సీపీఎస్ విధానం ద్వారా ఫించను దారులు నష్టపోతున్నారని ఒక వైపు అందోళన చెందుతుంటే మరోవైపు యూపీఎస్ విధానం తెచ్చి ఫించను డబ్బులను షేర్‌మార్కెట్‌లో పెట్టి ఉద్యోగుల జీవితాలతో ప్రభుత్వాలు ఆటలాడుకుంటున్నాయి. నూతన యూపీఎస్ విధానం ద్వారా ఫెన్షన్‌దారుల తీవ్రంగా నష్టపోనున్నారని ఆరోపణలున్నాయి.

ఓపీఎస్ విధానాన్ని కొనసాగించాలి



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులకు ఆమోద యోగ్యమైన విధానాలను అమలు చేయడం లేదు. గత కొంత కాలంగా ఓపీఎస్ విధానం ఉండాలని కోరుతుంటే ప్రభుత్వాలు మాత్రం యూపీఎస్‌లో చేరాలని ఆదేశాలు జారీ చేయడం సరికాదు.ముఖ్యంగ విశ్రాంతి ఉద్యోగుల ఫించన్‌తో షేర్‌మార్కెట్‌లోపెట్టుబడి పెట్టడం దారుణం. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఓపీఎస్ విధా నాన్నే అమలు చేయాలని కోరుతున్నాం. లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేయాల్సి వస్తోంది.

కిష్టయ్య, యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి, రిటైర్డ్ ఉపాధ్యాయులు

ఆస్పత్రిని పరిశుభ్రంగా ఉండాలి : కలెక్టర్

నవ తెలంగాణ మహబూబ్ నగర్



జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వార్డులు,ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశిం చారు..శుక్రవారం జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్ర ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి లో పారిశుధ్య నిర్వహణ పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.ఆసుపత్రి తనిఖీ సంద ర్భంగా పీడియాట్రిక్ వార్డ్ మెట్ల వద్ద పాన్ మరకలు జిల్లా కలెక్టర్ గమనించి ఆసుపత్రి శాని టేషన్ సూపర్ వైజర్ లు పారిశుధ్య నిర్వహణ లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్ప వని హెచ్చ రించారు.వారం రోజుల తర్వాత మళ్ళీ ఆసుపత్రిని సందర్శించ నున్నట్లు,పారిశుధ్య పరిస్థితులు మెరుగు పరచి ఆసుపత్రి వార్డులు,ఆవరణ. పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ మొదట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఎమర్జెన్సీ వార్డ్ తనిఖీ చేశారు.అక్కడ ర్యాంప్ ను పరిశీలించి రోగులు కింద పడకుండా తగు చర్యలు తీసుకుని ర్యాంప్ సరి చేయాలని సూచించారు.అనంతరం ఐ.సి.యు.ను సందర్శించారు.అక్కడ వెంటిలేటర్ లు ఎన్ని ఉన్నాయి ఎన్ని పని చేస్తున్నాయి ఇంకా ఏమైనా అవసరం ఉంటే ప్రతి పాదనలు సమర్పించాలని ఆదేశించారు.ఆసుపత్రి లో హరే రామ హరే కృష్ణ ద్వారా అందిస్తున్న 5 రూ.లకు భోజనం వద్ద భోజనం చేసిన తర్వాత తిన్న ప్లేట్ లు పాలిథిన్ కవర్ లో ఉంచడం పరిశీలించారు.మున్సిపాలిటీ నుండి ప్రతి రోజు చెత్త తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.మున్సిపల్ కమిషనర్ ఆసుపత్రి ఆవరణలో చెత్త తొలగింపు పారిశుధ్య నిర్వహణ ను పర్యవేక్షించాలని సూచించారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ సెంటర్ ను తనిఖీ చేశారు. డ యాగ్నోస్టిక్ సెంటర్ లో తరచూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించే సీమెన్ యంత్రం తరచూ పని చేయక రక్త ఇతర పరీక్షలకు అంతరాయం కలగడానికి కారణాలు ఏమిటి టెక్నీషియన్ లు సమాచారం అందించి ఎప్పటి కప్పుడు రిపేరు లు ఉంటే సరి చేయాలని ఆదేశించారు.పి. హెచ్. సి.లు,అర్బన్ హెల్త్ సెంటర్ ల నుండి వచ్చే శాంపిల్స్ పరీక్షలు నిర్వహించి రిపోర్ట్ లు వెంటనే పంపాలని,రోగులకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్,వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశి ంచారు. ఆసుపత్రి లో ఫ్యామిలీ ప్లానింగ్ వార్డ్‌ను సందర్శించారు. రోగులతో మాట్లాడారు. పీడియాట్రిక్ వార్డ్ తనిఖీ చేశారు. పీడియాట్రిక్ వార్డ్ వద్ద లో పారిశుధ్యం నిర్వహణ సరిగ్గా లేదని,మరో సారి ఇలాంటి పరిస్థితి రిపీట్ అయితే శాని టేషన్ సిబ్బంది పై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.ఆసుపత్రి లో స్ట్రేచర్ లు,వీల్ చైర్ లు ఇతరత్రా కావలసిన అవసరం ఉంటే ప్రతి పాదనలు సమర్పించాలని ఆసుపత్రి సూప రింటెండెంట్ ను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,ఆస్పత్రి సూరింటెండెంట్ డా.సంపత్ కుమార్‌సింగ్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.పద్మ మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మాతా శిశుసంరక్షణ ప్రోగ్రాంఅధికారి డా భాస్కర్ నాయక్,సి. హెచ్.ఓ రామునాయక్ తదితరులు ఉన్నారు.

జూరాలలో 11 గేట్లు ఎత్తివేత

- ఐదు యూనిట్ల కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి
- జూరాలకు స్వల్పంగా తగ్గిన వరద నీరు



నవతెలంగాణ-ధరూరు

జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు దగ్గర శుక్రవారం అధికారుల సమాచారం వరకు కర్ణాటక ప్రాంతంలో ఆలుమట్టి నారాయణపూర్ డ్యామ్ నుండి స్వల్పంగా వరదనీరు పెరగడంతో జూరాలలో కూడా స్వల్పంగ పెరిగిందని పీజేపీ అధికారులు తెలిపారు. అదే తరుణంలో ఎగువ ప్రాంతం నుండి జూరాలకు వచ్చి చేరుతున్న వరద నీరు ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో ప్రాంతం నుండి 70వేల క్యూసెక్కుల నీరు రాగా ప్రాజెక్టులో 11క్రస్ట్ గేట్లు ఎత్తి శ్రీశైలం జలాశయంలోనికి 45వేల 336 నీరు గేట్ల ద్వారా వదులుతున్నారు 5 టీఎంసీల 631 నీటిమట్టం ఉన్నట్లు జల విద్యుత్ కేంద్రం ద్వారా ఐదు యూనిట్లలో 37 వేల 512 క్యూసెక్కుల నీటిని కరెంటు ఉత్పత్తికి వాడుతున్నట్లు అధికారులు తెలిపారు ప్రస్తుతానికి 317.860 నీటిమట్టం ఉన్నట్టు అధికారులు మొత్తం మీద వచ్చే వరద నీరును దివ్య ప్రాంతానికి వదులుతున్నారు ప్రాజెక్టు మొత్తం మీద శ్రీశైలం జలాశయంలోనికి కాలువలకు 80 వేల 415 క్యూసెక్కుల నీరును దిగువకు వదులుతున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు

సంతలో 'గుంత'

- ఇబ్బందుల్లో ప్రయాణికులు
- బాలానగర్ సొంత బజారులో డబుల్ బ్యూటీ రోడ్డు వైనం
- మండలాల నుంచి చిరు వ్యాపారులే అధికం
- పట్టించుకొని గ్రామ కార్యదర్శి



నవతెలంగాణ బాలానగర్

బాలానగర్ సొంత బజారులో డబుల్ బ్యూటీ రోడ్లో గుంత ఏర్పడటంతో వాహనదారుల సైతం ప్రయాణికులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతి శుక్రవారం జరిగే సంతకు వివిధ గ్రామాల నుంచి అధికంగా కొనుగోలుదారులు వస్తుంటారు. ఇతర మండలాల నుంచి చిరు వ్యాపారులు కూడా అధికంగా వస్తుంటారు.

చినుకు పడితే చాలు గుంతలో నీళ్ళు నిలవడంతో అటు ఇటు వెళ్లే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి గ్రామ సర్పంచులు లేకపోవడంతో కార్యదర్శి పట్టించుకోకపోవడంతో సొంత బజారులో అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా బీటీ రోడ్ కాంట్రాక్టర్ గుంతను పూడ్చివేయాలని స్థానికులు కోరుతున్నారు.

సైబర్ నేరగాలతో అప్రమత్తంగా ఉండాలి





నవతెలంగాణ -నవాబ్ పేట

ప్రజలు సైబర్ మోసగాళ్ళతో అప్రమత్తంగా ఉండాలని ఎస్సై విక్రమ్ సూచించారు.శుక్రవారం మండల కేంద్రములోని పోలీసు స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఆన్‌లైన్ లో పేమెంట్, ఓటీపీ, కేవైసీ ,లోన్ ఆప్ బ్యాంకు లావాదేవీల సంబంధించిన ఓటీపీ వివరాలను తెలుసుకునేందుకు సైబర్ మోసగాళ్ళు తమ వ్యక్తిగత సమాచారం కోసం ఎన్నో రకాలుగా ఎత్తులు వేసి డబ్బు లాక్కుంటారని తెలిపారు.ఏలాంటి ఓటీపి అడిగినా చెప్పవద్దని సూచించారు.తెలియని ఫోన్ నెంబరు కాల్ లిఫ్ట్ చేయవద్దని చెప్పారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సత్యం కానిస్టేబుల్ లు భాస్కర్, ఆంజనేయులు, అన్నపూర్ణ, సంతోష తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : సైబర్ నేరగాళ్లు మోసగాళ్లు గ్రామాలలో మండలాలలో తిరుగుతున్నారు వారితో అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ ఎస్సై శుక్రవారం సాయంత్రం ప్రజలకు అవగాహన సదస్సు కలిగించారు. అనంతరం పోలీస్ స్టేషన్ నుండి ర్యాలీగా వెళుతూసొంత బజారులో ప్రజలకు వాన సదస్సు కల్పించారు నేరగాళ్లు తమ ఇండ్లకు వచ్చి మాయమాటలు చెప్పి మభ్యపెట్టి మోసాలకు పాల్పడుతున్నారనినీతో జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలిపారు.కంప్యూటర్లో ఆన్లైన్లోకి మోస పోవద్దని ఆయన ప్రజలకు సూచించారు రోజు రోజుకు మోసగాళ్ల పెరిగిపోతున్నారని అనుమానం వచ్చినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

న్యాయమూర్తికి ఘన సన్మానం

అలంపూర్ : జూనియర్ సివిల్ జడ్జి కమలాపురం కవిత సీనియర్ సివిల్ జడ్జి గా పదోన్నతిపై వనపర్తి కి బదిలీ అయ్యారు.ఈ సందర్భగా ఆమెకి అలంపూర్ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు సురేష్ కుమార్ అధ్యర్యంలో శుక్రవారం ఘనంగా వీడుకోలు సమావేశాన్ని నిర్వహించారు. బదిలీపై వెళుతున్న న్యాయమూర్తికి శాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గద్వాల కోర్టు నుండి ఇంచార్జి న్యాయమూర్తి అలంపూర్ కి వచ్చిన న్యాయమూర్తి ఉదయ్ నాయక్ ను సన్మానించారు. సమా వేశంలో అలంపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ కుమార్ మాటాడుతూ పదోన్నతితో బదిలీపై వెళుతున్న న్యాయమూర్తి మూడు సంవత్సరాలు అలంపూర్ లో విధులు నిర్వహించారని, ఎన్నో కేసులు పరిస్కరించారని, ఆమె సేవలను కొనియాడారు. అలంపూర్ ఇంచార్జ్ న్యాయమూర్తి ఉదయ్ నాయక్ మాట్లాడుతూ ఉద్యోగులకు పదోన్నతులు, బదిలీలు సర్వసాధా రణమే అన్నారు.కార్యక్రమంలో న్యాయవాదులు నారాయణ్ రెడ్డి, యూదుర్భాష, తిమ్మారెడ్డి, నాగరాజు యాదవ్, శ్రీనివాసులు, ఆంజనేయులు, గజేంద్ర గౌడ్, మాజీ ఏజీపీ నర్సింలు, ఏజీపీ మధు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రాంసింగ్ తాండాకు బీటీ రోడ్డు మంజూరు చేయాలి

- కాంగ్రెస్ నాయకులు భాస్కర్ నాయక్

నవతెలంగాణ- నవాబ్ పేట



మండల పరిధిలోని దయా పంతులపల్లి గ్రామం నుంచి రాంసింగ్ తాండా వరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని కాంగ్రెస్ నాయకులు భాస్కర్ నాయక్ ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.తమ తాండాకు వెళ్లే మార్గంలో మట్టి రోడ్డు పూర్తిగా ధ్వంసంఅవడంతో కంకర రాళ్ళు తేలా యన్నారు. వాహనదారులు వెళ్ళా లంటే ఇబ్బందులు పడు తున్నారని తెలి పారు. తాండాలో అనారోగ్యంతో ఎవ రైనా అత్యవసర పరిస్థితుల్లో ఉంటే వాహ నాలు వెళ్ళడానికి చాలా సమయం పడుతుందన్నారు. తమ రోడ్డు సమస్యను త్వరగా పరిష్కరించాలని వారు కోరారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -నవాబ్ పేట

నవాబుపేట మండల కేంద్రానికి చెందిన కొమ్ము రామస్వామి తల్లి కొమ్ము చెన్నమ్మ అనారోగ్యంతో చనిపోయారు.అది తెలుసుకున్న జేకే ట్రస్టు చైర్మన్ నర్సింహ చారి సుధాకర్ చారి కొమ్ము చెన్నమ్మ ఇంటికి వెళ్లి కొమ్ము చెన్నమ్మ అంత్యక్రియలకు 5వేల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ ప్రచార కార్యదర్శి పుట్టి ఆంజనేయులు,పుట్టి మహేష్ కుమార్,జోగుశేషు,జోగుచందు,రమేష్‌దొమ్మ రంగయ్య,మల్లెపాక నరసింహులు కొమ్ము అంజయ్య మల్లెపాక కృష్ణయ్య మల్లె పాగు అంజయ్య పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
శనివారం అక్టోబర్ 19, 2024 www.navatelangana.com

గ్రూప్-3 పరీక్షలకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నాం



వనపర్తి : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించబోయే గ్రూప్-3 పరీక్షలకు వనపర్తి జిల్లాలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అన్నారు.శుక్రవారం హైదారాబాద్ నుంచి రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ యం. మహేందర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్ 3 పరీక్షల నిర్వహణపై కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. నవంబర్ 17 న ఉదయం, మధ్యాహ్నం అదేవిధంగా నవంబర్ 18న ఉదయం మాత్రమే జరిగే పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఎట్టిపరిస్థితుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వొద్దని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో గ్రూప్ 3 పరీక్షల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు, కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 8664 మంది అభ్యర్థులకు గానూ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 31 పరీక్ష కేంద్రాలను గుర్తించామన్నారు.అన్ని పరీక్ష కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లా టిఎస్‌పిఎస్.సి. రీజినల్ కో ఆర్డినేటర్ రామ్ నరేష్ యాదవ్, సెక్షన్ సూపరింటెండెంట్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయానికి ప్రత్యేక స్థానం కల్పించండి

- గ్రంథాలయ రాష్ట్ర చైర్మన్ కోరిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జబ్బార్



నవతెలంగాణ - వనపర్తి

రాష్ట్రంలో వనపర్తి జిల్లా గ్రంథాలయానికి ప్రత్యేక స్థానాన్ని కల్పించి, దాని సేవలను విస్తృతపరచాలని రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ ను సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ కోరారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ వనపర్తి పర్యటన సందర్భంగా జబ్బార్ ఆయనను కలిసి మాట్లాడారు. వనపర్తి జిల్లాలో అత్యధికంగా విద్యావంతులు ఉన్నారని, అలాగే విద్యా కేంద్రంగా విద్యార్థులకు గ్రంథాలయాలతో ఎంతో అవసరం ఉందన్నారు. జిల్లాలో అనేక మండలాలు, గ్రామాల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలన్నారు. ఉన్నవాటిలోని సమస్యలను పరిష్కరించాలని కోరారు. అలాగే నూతనంగా వనపర్తి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన లంకాల గోవర్ధన్ సాగర్ కు స్వాగతం పలుకుతూ గ్రంథాలయాలను నేటి విద్యార్థినీ విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని కోరారు.

నేడు చిన్నంబాయి సీపీఐ(ఎం) మండల మహాసభ

నవతెలంగాణ - వీపనగండ్ల

చిన్నంబాయి మండల కేంద్రంలో శనివారం సీపీఐ(ఎం) 3వ మండల మహాసభ నిర్వహించనున్నట్టు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాజేంద్ర గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మహాసభలకు ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బర్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల ఆంజనేయులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. చిన్నంబావి మండలంలోని గ్రామాలలో ఉన్న పార్టీ నాయకులు, శాఖ కార్యకర్తలు, పార్టీ సభ్యులు, ప్రజాసంఘాల ప్రజా సంఘాల నాయకులు, సానుభూతిపరులు తప్పనిసరిగా పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

భరోసా ద్వారానే మహిళలకు భద్రత : ఎస్పీ

నవతెలంగాణ - వనపర్తి రూరల్



వనపర్తి జిల్లాలో అత్యాచార బాధితులకు వైద్య, న్యాయ ,సైకాలజికల్ సపోర్టు కింద అందిస్తున్న పోలీసు శాఖలోని ఉమెన్ సేఫ్టీవింగ్ ఆధ్వర్యంలో నడుపుతున్న భరోసా కేంద్రం ద్వారా బాధితులకు ఆర్థికంగా ఎదిగేందుకు సహాయ సహకారాలు అందిస్తుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. ఫోక్సో అత్యాచార కేసుల్లో ఎంతోమంది బాధితులకు అన్ని రకాలుగా భరోసా కేంద్రం అండగా నిలిచిందని భరోసా సిబ్బంది బాధితుల యొక్క నివాస ప్రాంతాలను సందర్శించి, సాంఘికంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు భరోసా బాధిత సహాయ నిధి కింద 5,000 నుంచి పదివేల రూపాయలు తక్షణ పరిహారం ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. శుక్రవారం నాడు ఒక గ్రామానికి చెందిన బాధితులకు వారి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని బాధితుల తక్షణ సహాయం నిధి కింద పీజీ కాలేజ్ హాస్టల్ ఫీజు కట్టడానికి 5000 రూపాయలను ఆయన ఆర్థిక సహాయం అందజేశారు ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని స్వతగా తమ కాళ్ళపై నిలబడి ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని 19వ వార్డు గాంధీనగర్ లో గురువారం నాడు మృతి చెందారు. మీజాజ్ మరణ వార్తను స్థానిక కౌన్సిలర్ చంద్రకళ ఎల్ఐసి కృష్ణ ద్వారా వనపర్తి ఎమ్మెల్యే జోడి మెగా రెడ్డికి సమాచారం ఇవ్వగా ఆయన ఆదేశాల మేరకు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సహాయం ఐదు వేల రూపాయలను అందజేశారు. అదేవిధంగా 26 వార్డులో కంచ లోకేష్ మరణించిన విషయాన్ని స్థానిక కౌన్సిలర్ జంపన్న యాదవ్ వనపర్తి శాసనసభ్యులకు సమాచారం ఇవ్వగా ఆయన ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నాలుగో వార్డులో మరణించిన చంద్రమ్మ కుటుంబానికి ఓబీసీ పట్టణ అధ్యక్షుడు మన్నెంకొండ వనపర్తి శాసనసభ్యులకు సమాచారం ఇవ్వగా ఆయన ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు ఆర్థిక సహాయాన్ని అందేశారు. మూడో వార్డులో మరణించిన గుల్ల చిన్న మన్యం మరణ వార్తను ఆర్.బి రవి సాగర్ వనపర్తి శాసనసభ్యులకు సమాచారం ఇవ్వగా ఆయన ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవ తెలంగాణ - వనపర్తి

జిల్లా కేంద్రంలో 3వ వార్డుకు చెందిన గుల్ల చిన్న మన్యం కుటుంబానికి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మేఘన అభయ హస్తం పేరుతో రూ.ఐదు వేల ఆర్థిక సాయం అందజేశారు.వనపర్తి పట్టణంలో 3వ వార్డుకు చెందిన గుల్ల చిన్న మన్యం గురువారం మరణించారు. స్థానిక ఆర్ బి రవి సాగర్ వనపర్తి ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. నాయకులు ఆదిత్య, నరేష్ సాగర్, ఈశ్వర్ గౌడ్లు చిన్న మన్యం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గృహప్రవేశానికి పగిడాల శ్రీనివాస్ రెడ్డి హాజరు

నవ తెలంగాణ - వీపనగండ్ల

మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామానికి చెందిన సగణమోని గుంటుపల్లి, రామకృష్ణ పద్మ వారి ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశానికి శుక్రవారం కొల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరి వెంట గోపాల కృష్ణ నాయుడు, జంగ నాగరాజు, తాళ్ల, కృష్ణ రాముడు తదితరులు ఉన్నారు

ఎన్ పీఆర్ డీ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - వీపనగండ్ల

వనపర్తి జిల్లా కేంద్రంలో ఎన్‌పీఆర్ డీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన్కోని రాజు సమక్షంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎన్‌పిఆర్‌డి జిల్లా గౌరవ అధ్యక్షులుగా బాల్ రెడ్డి, అధ్యక్షులుగా ప్రభు స్వామి ఉపాధ్యక్షులుగా భాగ్యలక్ష్మి గోపీనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా మల్లెపు నరసింహ, కార్యదర్శిగా లక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా శ్యాంసుందర్ రెడ్డి కోశాధికారిగా చెన్నయ్య కమిటీ సభ్యులుగా మంగమ్మ ,నరసింహ, భాగ్యలక్ష్మి, గట్టయ్య చెన్నయ్య, కురుమయ్య, కృష్ణవేణి, లక్ష్మి కమిటీ సభ్యులుగా నూతన కమిటీని ఏకగ్రీయంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, మాట్లాడుతూ వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం, సంఘం అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ పెంపును అమలు చేయాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడుతుంది

నవతెలంగాణ - మదనాపురం

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన నిలబదుతుందని దేవకకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. మదనాపురం మండలం నర్సింగపురం గ్రామంలో కూలీ పని చేస్తూ మరణించిన ఉపాధి హామీ కూలీ కావలి చెన్నన్న కుటుంబానికి ప్రభుత్వం ద్వారా రెండు లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రొసీడింగ్స్ ను చెన్నన్న కుమారుడు కావలి మొగిలన్నకు మండల నాయకులతో కలిసి ఇచ్చారు.కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్,వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నాగన్న,తహశీల్దార్ అబ్రహం లింకన్, ఎంపీడీవో ప్రసన్న కుమారి,ఏపిఓ బాలయ్య,మండల కాంగ్రెస్ నాయకులు బక్షి హనుమాన్ రావ్ ,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కొండన్న,టిఏ జ్యోతి, ఉపాధి హామీ మేటీ నర్సింహా గౌడ్ పాల్గొన్నారు.



అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్‌లో ఆధునిక వృత్తి విద్యా కోర్సులు

- 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



నవతెలంగాణ - వనపర్తి

ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ప్రస్తుతం బాగా డిమాండ్ ఉన్న వృత్తి విద్యా కోర్సుల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు స్పాట్ అడ్మిషన్లు చేసుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఐ.టి.ఐ కళాశాల ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అడ్వాన్స్ ట్రెనింగ్ సెంటర్ (ఏటీసీ) నెలకొల్పి వాటిలో ప్రస్తుతం బాగా డిమాం డు ఉన్న కోర్సులను ప్రవేశపెట్టిందన్నారు.ఈ ఆధునిక వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు గానూ శుక్రవారం రాష్ట్ర లేబర్ అండ్ ఎంప్లాయ్మెంట్ ట్రెనింగ్ అండ్ ఫ్యాక్టరీ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహి ంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నైపుణ్య వంతమైన వృత్తి విద్య, ఉద్యోగావ కాశాలు కల్పిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్ ట్రెనింగ్ సెంటర్ ఏర్పాటు చేసి నూతనంగా (6) కోర్సులను ప్రవేశ పెట్టిం దన్నారు. వనపర్తి జిల్లాలో 1. మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ (40 సీట్లు), 2. మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్(24 సీట్లు), 3. బేసిక్ డిజైనర్ మరియు వర్చువల్ వెరిఫైయర్ మెకానికల్ (24 సీట్లు) 4. ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్ (20 సీట్లు) 5. అడ్వాన్స్ సిఎంసి మిషన్ టెక్నీషియన్ (24 సీట్లు) 6. ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్ (40 సీట్లు) ఉన్నాయన్నారు10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈ కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులని, కోర్సును బట్టి ఒకటి లేదా రెండు సంవత్సరాల కోర్సులు ఉన్నట్లు తెలిపారు. కోర్సు పూర్తి అయిన వెంటనే ఉపాధి, ఉద్యోగ కల్పన కు ఈ ఆధునిక కోర్సులు ఎంతగానో ఉపయోగ పడతాయని వీటిని అక్టోబర్ 30 లోగా భర్తీ చేయాలని గడువు పొడిగించామని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ ప్రస్తుతం అడ్వాన్స్ ట్రెనింగ్ సెంటర్ భవనం నిర్మాణం పూర్తి కానందున ప్రస్తుతానికి ఉన్న ఐ.టి.ఐ కళాశాలలో ఈ కొత్త కోర్సులను చదివించడం జరుగు తుందన్నారు. భవనం నిర్మాణం పూర్తి అయ్యాక అడ్వాన్స్ ట్రెయింగ్ సెంటర్ కు మార్చడం జరుగుతుందని తెలిపారు. కొత్త కోర్సుల పై విద్యార్థులకు విస్తృత అవగాహన, ప్రచారం కల్పించి వచ్చిన విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్లు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐ.టి.ఐ కళాశాల ప్రిన్సిపల్ కె. రమేష్ బాబు, ట్రెనింగ్ ఆఫీసర్ మొహమ్మద్ ఏహెతేస్ముల్ హక్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికి తీయాలి

పల్లెల్లో ఉన్న క్రీడాకారుల క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి ప్రపంచ స్థాయిలో విజేతలను చేసేందుకు సి.యం. కప్ ఎంతో దోహదపడుతుందని అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అన్నారు నవంబరు మాసంలో ప్రారంభం కానున్న సి.యం కప్ క్రీడా జ్యోతినీ వనపర్తి జిల్లాలో సంఘీభావ ర్యాలీగా శుక్రవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల మైదానం నుండి ర్యాలీ నిర్వహించగా అదనపు కలక్టర్ జ్యోతి ఇన్చార్జి రతన్ కుమార్ బోస్ నుండి కాగడా అందుకొని ర్యాలీలో ముందు నడిచారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ మొదటి వారంలో సి.యం కప్ క్రీడలు, గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆ గెలుపొందిన క్రీడాకారులతో హైదారాబాద్ లో రాష్ట్ర స్థాయి క్రీడలు నిర్వహిస్తారని తెలిపారు. గ్రామాల్లో ఉన్న విద్యార్థుల క్రీడా సామర్థ్యాన్ని వెలికి తీసి ప్రపంచ స్థాయి విజేతలుగా నిలిపేందుకు ఈ క్రీడలు ఎంతో ఉపయోగ కరంగా ఉంటాయన్నారు. అందువల్ల విద్యార్థులు తప్ప కుండా క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. అనంతరం డిఎస్పీ వేంకటేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థులు ఆటలు ఆడటం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసం, క్రీడా స్ఫూర్తి అలవడుతుందనీ తెలియ జేశారు.సి.యం.కప్ క్రీడలను జిల్లాలోని విద్యార్థు లు, యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి సుధీర్ రెడ్డి, ర్యాలీ ఇన్చార్జి లు గోకుల్, రతన్ కుమార్ బోస్, మధు, పి.ఈ.టి సురేందర్ క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రణాళికతో వరి ధాన్యం కొనుగోలు చేపట్టాలి



జిల్లాలో వానాకాలం సీజన్ 2024-25 కు సంబంధించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు పక్కా ప్రణాళికతో సన్నద్ధం కావాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ అన్నారు. శుక్రవారం వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ప్రజావాణి హాల్లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్ తో కలిసి పాల్గొన్నారు.ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రూపొందించుకున్న ప్రణాళిక, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, తదితర అంశాలను అధికారులు వివరించారు.ఈ సందర్భంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లకు, వ్యవసాయ శాఖ సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వనపర్తి జిల్లాలో 297 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 4 లక్షల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుత సీజన్ లో వరి గ్రేడ్ ఏ రకం ధాన్యానికి రూ.2320 , సాధారణ రకం ధాన్యానికి రూ.2300 మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని అన్నారు.మరి కొద్ది రోజుల్లో రైతులు ధాన్యం తెచ్చే అవకాశం ఉండడంతో వారికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపాయాలతో సకాలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సూచించారు. ధాన్యం బరువు కొలిచే యంత్రాలు, గోనె సంచులు, ధాన్యం వర్షానికి తడవకుండా టార్పాలిన్లు, రైతులకు తాగునీరు, తేమ కొలిచే యంత్రాలు వంటి అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. సన్నాల గన్నీ బాగులను ప్రత్యేకంగా లోడ్ చేయాలని చెప్పారు. ప్రతి సంచి పై నెంబర్ తప్పనిసరిగా వేయాలన్నారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ డిఎం ఇర్ఫాన్, డిసిఓ ప్రసాద రావు, డిసిఎస్ఓ కాశీ విశ్వనాథ్, డిఆర్డిఓ పీడీ ఉమాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, మార్కెటింగ్ అధికారి స్వరన్ సింగ్, సివిల్ సప్లై అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లు, ఐకెపి, పీఏసీఎస్, మెప్మా సభ్యులు, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

21న ఐద్వా రాష్ట్ర 4వ మహాసభలు

- ఐద్వా జిల్లా అధ్యక్షురాలు గద్వాల సాయి లీల

నవతెలంగాణ - వనపర్తి



అక్టోబర్ 21, 22, 23 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా అధ్యక్షురాలు గద్వాల సాయిలీల పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ లో రాష్ట్ర మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను శుక్రవారం ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. ఈ బహిరంగ సభకు ఆల్ ఇండియా ఐద్వా జాతీయ నాయకురాలు మాజీ ఎంపీ బృందాకరత్ హాజరవుతున్నారని చెప్పారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు అత్యాచారాలు హత్యలు పెరిగాయని విమర్శించారు.మహిళలపై అత్యాచారాలు చేసిన వారిని బీజేపీ ప్రభుత్వం రక్షిస్తుందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలోమతోన్మాదంతో మహిళలు తినే ఆహారం మీద,కట్టుకునే బట్టల మీద,ఆచార వ్యవహారాల మీద ఆంక్షలు విధిస్తూ మహిళలను బానిసలుగా చూస్తున్నారని ఆమె అన్నారు.కేంద్ర ప్రభుత్వం మహిళా సాధికారిక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. పేద మహిళలందరికీ నెలకు 2500 రూపాయలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిందని,అధికారంలోకొచ్చి పది నెలలు అవుతున్న ఇచ్చిన హామీని అమలు చేసిన పాపాన పోలేదన్నారు.సామాజిక పింఛన్లు2000 రూపాయల నుండి నాలుగు వేలకు పెంచాలన్నారు. వ్యవసాయ కార్మికులకురాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న12000వెంటనే ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పదివేల కోట్ల రూపాయల ప్యాకేజీ ప్రకటించి మహిళలకు ఉచిత విద్య, వైద్యం, రక్షణ కల్పించాలన్నారు.డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణం ఇవ్వాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మహిళలు పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. రాష్ట్ర మహాసభల సందర్భంగా అక్టోబర్ 21వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో వేలాదిమంది మహిళలతో భారీ ప్రదర్శన, బహిరంగ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి ఉమా , సుగుణమ్మ, శివమ్మా,ప్రసన్న, జయమ్మ , భానుప్రియ ,సావిత్రి, అక్షయ, హరిణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరుబాట

- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్
- నవంబరు 26న దేశవ్యాప్త ఆందోళనలు



నవతెలంగాణ - వనపర్తి

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరుబాటకు సిద్ధం కావాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ పిలుపునిచ్చారు. తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ మాట్లాడుతూ మోడీ సర్కార్ అనుసరిస్తున్న కార్పోరేట్, మతోన్మాద విధానాలకు, ప్రజా వ్యతిరేక చర్యలకు వ్యతిరేకంగా పోరాటాన్ని మరింత ఉధృతం చేయాల్సిన అవసరముందన్నారు. కోవిడ్ మహమ్మారి విజృంభణ నేపథ్యంలో 2020లో లాక్‌డౌన్ విధించిన సమయంలో కేంద్ర కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మె చేపట్టాయని గుర్తు చేశారు. అదే ఏడాది కర్షకలోకం చారిత్రాత్మక రైతు పోరాటాన్ని సాగించిందన్నారు. ఈ రెండు పోరాటాల నాలుగో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వచ్చే నవంబరు 26న దేశవ్యాప్తంగా భారీ ప్రజా సమీకరణతో ప్రదర్శనలు చేపట్టాలని రైతు, కార్మిక సంఘాలు పిలుపు నిచ్చాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని, ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని, వరి ధాన్యానికి కూడా బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి ఆందోళన పోరాటాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తామని హెచ్చరించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు వ్యవసాయ కార్మికులు, మహిళలు, యువకులు, విద్యార్థులు తదితర అన్ని సంఘాలు, ప్రజా వేదికలు ఈ పోరాటంలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి పిలుపునిచ్చానే.ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి, కోశాధికారి బి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా, జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల ఎదుగుదలకు ప్రభుత్వం కృషి

- సరళసాగర్ లో చేప పిల్లల విడుదల...
- మాట్లాడిన ఎమ్మెల్యే జిఎంఆర్

నవతెలంగాణ - మదనాపురం



మత్స్యకారుల ఎదుగుదలకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు.మదనాపురం మండలం శంకరమ్మ పేటలోని సరళసాగర్ ప్రాజెక్టులో తెలంగాణ ప్రభుత్వం అందించిన ఉచిత చేప పిల్లలను విడుదల చేశారు.ఈ సందర్భంగా జిఎం ఆర్ మాట్లాడారు.ముదిరాజ్ సోదరులు ఆర్థికంగా ఎద గాలని చెరువులను నీటితో నింపడం జరిగిం దన్నారు.వాటిలో ఉచిత చేప పిల్లలను వదలడానికి కూడా రేవంత్ ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందన్నారు.ప్రస్తుతం సరళసాగర్ నీటిలో నాలుగు లక్షల చేప పిల్లలను వదిలినట్లు సూచించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేప పిల్లలను వదలాలంటే ఎన్నో రకాలుగా ఆలోచించి మత్స్యకారుల నడ్డి విరిచిందన్నారు.అందరూ కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ పల్లె పాగ ప్రశాంత్,జిల్లా మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప,తహశీల్దార్ అబ్రహం లింకన్, ఎంపీడీఓ ప్రసన్న కుమారి,సరళ సాగర్ లిఫ్ట్ చైర్మన్ రామన్ పాడ్ వెంకటయ్య,మత్స్యకారుల సంఘం అధ్యక్షులు రంగస్వామి,కాంగ్రెస్ మండల అధ్యక్షులు గజ్జల నాగన్న, ప్రధాన కార్యదర్శి జగదీష్,నాయకులు వెంకట్ నారాయణ, నాగన్న యాదవ్,శరత్ రెడ్డి,వాకిట సత్యం,మహేష్ కుమార్,ఆవుల రాఘవేంద్ర,గుగ్గిళ్ళ రాములు,వెంకటన్న నాయకులు,మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ఉపకార వేతనాలు చెల్లించాలి: ఏఐవైఎఫ్

నవతెలంగాణ - ఆత్మకూర్



రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ ఉన్న బోధనా ఫీజులు, ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని ఏ ఐ వై ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి కుతుబ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆత్మకూర్ గాంధీ చౌరస్తాలో విలేకరుల సమావేశంలో మాట్లాడాతూ.. 2021 నుంచి 2024 వరకు మూడేళ్ల బకాయి రూ. 7700 కోట్లు చెల్లించవలసి ఉందన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం బోధనా ఫీజులు ఉపకార వేతనాల చెల్లింపు విధానం తెచ్చిందని అని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయటం లేదని విమర్శి ంచారు. రాష్ట్రంలో ఇంటర్లో 1400 కాలేజీల్లో 9 లక్షల మంది విద్యార్థులు 944 డిగ్రీ కాలేజీల్లో ఆరు లక్షల మంది విద్యార్థులు 262 ఇంజనీరింగ్ కాలేజీల్లో లక్ష ఇరవై వేల మంది 200 పీజీ కాలేజీల్లో 20వేల మంది విద్యార్థులు చదువుతున్నారన్నారని తెలిపారు. విద్యార్థులు. మానసిక వేదనతో వారు చదువుకోలేకపోతున్నారన్నారు. కావున ముఖ్యమంత్రి వెంటనే స్పందించి బోధన ఫీజు ఉపకార వేతనం బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. లేదంటే విద్యార్థుల సమీకరించి పోరాటం చేస్తామని హెచ్చరించారు. నాయకులు ఎస్ శేఖర్, రవికుమార్, ఎండి వసీం తదితరులు పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో ఉండేలా న్యాయ సేవలు

నవతెలంగాణ - వనపర్తి



ప్రతి ఒక్కరికి న్యాయ సేవలు అందుబాటులో ఉండేలా న్యాయ సేవాధికారి సంస్థ టోల్ ఫ్రీ నెంబర్‌ని అందుబాటులోకి తెచ్చిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం.ఆర్ సునీత అన్నారు. శుక్రవారం కోర్టులో న్యాయ సేవాధికారి సంస్థ టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ పోస్టర్ని ఆమె విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ ఇలాంటి కేసులు వేయడానికైనా ఉచితంగా న్యాయవాది కావాలన్నా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే విధంగా %https://www.nalsa.gov.in/lsams%/ వెబ్సైటును రూపొందించినట్లు తెలిపారు. ఇదే కాకుండా టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి ఫోన్ చేసి న్యాయ సలహాలకు సంప్రదించవచ్చని సూచించారు. ఈ నెంబర్ కి చేసిన వెంటనే సంబంధిత బాధితులకు వెంటనే పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు. పైన ఉన్న వెబ్సైట్ ద్వారా దరఖాస్తుదారుడి పూర్తి వివరాలు, కేసు వివరాలు పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి వి. రజిని, చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ బాల నాగయ్య, న్యాయవాది మోహన్ కుమార్, ఏజీపీ వెంకటరమణ పాల్గొన్నారు.

ఫోన్‌ను బాధితుడికి అప్పగింత



నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణానికి దగ్గర లక్ష్మణరావు ఈనెల 7న ఆత్మకూరు నుంచి వనపర్తి బైకుపై వెళ్తున్న సందర్భంలో తన ఫోను పడిపోయిందని బాధితులు తెలిపారు.ఈ విషయంపై ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు ట్రేస్ చేసి సీఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ స్వాధీనం చేసుకుని, శుక్రవారం బాధితులు లక్ష్మణరావుకు అప్పజెప్పినట్లు ఎస్సై నరేందర్ పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శనివారం | అక్టోబర్ 19, 2024 | www.navatelangana.com



ఐద్వా రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల

నవతెలంగాణ-పెంట్లవెల్లి

ఐద్వా మహిళా సంఘం రాష్ట్ర మహాసభల పోస్టర్లను మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో శుక్రవారం విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆదిలక్ష్మి మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర మహాసభలు ఈనెల 21, 22, 23 తేదీల్లో నిర్వహింస్తున్నట్లు తెలిపారు. ఈ రాష్ట్ర మహాసభలకు ఐద్వా మహిళా సంఘం జాతీయ కార్యదర్శి బృందాకరత్, జాతీయ నాయకురాలు ఎస్.పుణ్యవతి పాల్గొంటున్నారని తెలిపారు. సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల హక్కులు హరించబడుతున్నాయని, మహిళలకు రక్షణ లేదని, ఇంకా అనేక సమస్యల్ని చర్చించి మహిళల హక్కుల సాధనకై రానున్న రోజుల్లో ఉద్యమాలకు రూపకల్పన చేసుకోనున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం జిల్లా నాయకురాలు గుండమ్మ, మహిళ సంఘం నాయకులు లక్ష్మి, రజిత, గోవిందమ్మ, వెంకటమ్మ, పద్మ, చెన్నమ్మ, చిట్టెమ్మ, అమ్ములమ్మ ఉన్నారు.

నేడు సీపీఐ(ఎం) మండల మహాసభలు



నవతెలంగాణ-కోడేరు

మండల పరిధిలోని రాజాపూర్ గ్రామంలో శనివారం జరిగే సీపీఐ(ఎం) మండల మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పి.నరసింహ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా సీపీఐ(ఎం) నాయకులు గ్రామంలోని పలుచోట్ల తోరణాలు, జెండాలు కట్టారు.

వెల్దండలో మళ్లీ తెగిన కేఎల్ఐ కాలువ

- వృధాగా పంట పొలాల్లోకి వెళ్తున్న నీరు
- భారీ ఎత్తున పంటల నష్టం



నవతెలంగాణ-వెల్దండ

వెల్దండ మండల కేంద్ర పరిధిలోని రంగనాయక స్వామిబావి సమీపంలోని అక్వేడేట్ వద్ద కేఎల్ఐ కాలువ గురువారం మళ్లీ తెగింది. వివరాల్లోకి వెళితే.. కేఎల్ఐ కాలువ ద్వారా మాడుగుల మండలం నాగిళ్ల వరకు సాగునీరు చేర వేసేందుకు అధికారులు విశ్వ ప్రయత్నాలు చేస్తుండగా మరోసారి కేఎల్ఐ కాలువకు గండిపడి నీరు వృధాగా పోతుంది. కేఎల్ఐ కాలువకు గండిపడి పంట పొలాలని పూర్తిగా ఇసుకమేటలుగా తయారవుతున్నాయి. అధికారులు వెంటనే స్పందించి కాల్వ మరమ్మత్తు పనులు చేపట్టాలని కాలువ ముంపు బాధితులు కోరుతున్నారు. గతంలో మండలం కేంద్ర పరిధిలోని లక్ష్మపురం కట్ట వద్ద కేఎల్ఐ కాలువ తెగి నీరు వృధాగా పోవడంతో పాటు పంట పొలాలు పూర్తిగా దెబ్బ తిన్నాయి. కాలువ ద్వారా పెద్ద ఎత్తున నీరు రావడంతో పంట పొలాలు నీట మునిగి పంటలు దెబ్బతింటున్నాయని రైతులు వాపోతున్నారు. కేఎల్ఐ కాంట్రాక్టర్ నాణ్యత లోపంగా పనులు నిర్వహించడం వల్లనే మండలంలో పలుమార్లు కాలువ తెగుతుందని రైతులు ఆరోపిస్తున్నారు. పనులు నాణ్యతగా చేస్తే కొద్దిపాటి నీటికే కాలువలు ఎలా తెగిపోతాయని రైతులు ప్రశ్నిస్తున్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో..
ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష

నవతెలంగాణ-కల్వకుర్తి

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి న్యాయస్థానం రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు స్థానిక ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీక చెందిన మహమ్మద్ అష్రఫ్ అనే వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతుండగా అతనిని పట్టుకొని కోర్టులో శుక్రవారం హాజరు పరిచినట్లు తెలిపారు. విచారించిన న్యాయమూర్తి అతనికి రెండు రోజుల జైలు శిక్షతోపాటు రూ. 500 జరిమానా విధించినట్లు ఆయన పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలను నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.


బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ - ఊరుకొండ

మండలంలో ఎవరికి ఆపద వచ్చిన తక్షణమే స్పందించి జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి ఆదుకుంటున్నారని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన కంతం చంద్రయ్య(60) అనారోగ్యంతో మృతి చెందారు. కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర నాయకులు, జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షణ సహాయం రూ.5వేలు, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి రూ.5వేలు మొత్తం రూ.10వేలు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కుమ్మరి మల్లేష్, కుమ్మరి రాఘవేందర్, కంతం యాదయ్య, లక్ష్మయ్య, ప్రేమయ్య, బండి శ్రీకాంత్, నరేష్, అంజి, రాజు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థినికి సన్మానం



నవతెలంగాణ-వెల్దండ

మండల కేంద్రానికి చెందిన వి.హాసిని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా మండల కేంద్రంలో ఎంబిబిఎస్ విద్యార్థిని హాసినిని సామాజిక సేవకులు వ్యాపారవేత పాపిశెట్టి రాము శాలువాలతో సన్మానించి రూ.10వేల ప్రోత్సాహాన్ని అందించి అభినందించారు.కార్యక్రమంలో శ్రీను నాయక్, చల్ల మధుసూదన్ రెడ్డి, బొమ్మిశెట్టి శ్రీనివాసులు, ప్రభాకర్, రవి తదితరులున్నారు.

'బ్యాంక్‌కు సంబంధం లేకుండా రుణాలివ్వాలి'

కందనూలు : బ్యాంక్‌లకు సంబంధం లేకుండా లబ్ధిదారులకు బీసీ కార్పొరేషన్ రుణాలివ్వాలని బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నూతన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్నా బీసీలకు కార్పొరేషన్ రుణాలు ఏర్పాటు చేయలేదని, కార్పొరేషన్‌కు బడ్జెట్ కేటాయించి కుల వృత్తుల వారిని ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ యువతకు రుణాలు అందించి వారు ఆర్థికంగా ఎదిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. బీసీ గణనల్లో పక్షపాతం చూపిస్తే స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాళ్ళ నిరంజన్, గొడుగు రాజు, శంకర్, మౌలానా, శ్రీనివాస్, జనార్ధన్, మల్లేష్, విజయ భాస్కర్, శ్రీకాంత్, మధు, నవీన్ పాల్గొన్నారు.

ఎన్‌హెచ్-167 కే పనులను పరిశీలించిన మంత్రి జూపల్లి

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్



కొల్లాపూర్ సమీపంలో కల్వకుర్తి-నంద్యాల జాతీయ రహదారి ఎన్‌హెచ్-167 కే నిర్మాణంలో భాగంగా కొల్లాపూర్ నుంచి చౌటబెట్ల గ్రామానికి వెళ్ళే దారిలో ఫ్లైఓవర్ ఎత్తు తక్కువగా ఉండటంతో భవిష్యత్తులో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఉంటాయని, దాని ఎత్తు పెంచాలని శుక్రవారం రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును చౌటబెట్ల గ్రామ ప్రజలు కోరారు. అనంతరం జాతీయ రహదారి నిర్మాణం జరుగుతున్న ప్రదేశాన్ని మంత్రి చౌటబెట్ల గ్రామ నాయకులు, ప్రజలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఫ్లైఓవర్ నిర్మాణం ఎత్తు పెంచాలని, తక్కువగా ఉంటే ప్రజలు ఇబ్బందులు పడుతారని మంత్రి జాతీయ రహదారి నిర్మాణ సంబంధిత అధికారులకు తెలిపారు. అధికారులు సానుకూలంగా స్పందించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

అధునాతన కేంద్రాలతోనే యువతకు శిక్షణ

- ఉపాధి కల్పన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్

నవతెలంగాణ-కందనూలు

యువతకు ఉపాధి అవకాశాలు కల్పనే ధ్యేయంగా అధునాతన శిక్షణా కేంద్రాల ద్వారా శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఉపాధి కల్పన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ తెలిపారు. శుక్రవారం హైదరాబాదు నుంచి ఉపాధి కల్పన శాఖ డైరెక్టర్ కృష్ణ ఆదిత్యతో కలిసి అడ్వాన్స్ ట్రైనింగ్ కేంద్రాల్లో అడ్మిషన్స్ ప్రక్రియ నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మన్ననూరు ఐటిఐ కళాశాలలో అధునాతన శిక్షణా కేంద్రాల్లో అడ్మిషన్ల ప్రక్రియ పర్యవేక్షణకు ప్రత్యేక నోడల్ అధికారులుగా జిల్లా పంచాయతీరాజ్ ఆఫీసర్‌ను నియమించామని, డీఆర్‌డీఏ, ఐటీడీఏ అధికారులను ఇందులో భాగస్వామ్యం చేశామని, విద్యార్థులు ఐటిఐలో అడ్మిషన్ పొందడానికి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఉపాధి కల్పన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్‌కి తెపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఏటీసీ కేంద్రాల గురించి అవగాహన పెంపొందించేందుకు వీలుగా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ఒకటిరెండు రోజుల్లోనే తాను క్షేత్రస్థాయిలో సందర్శించి ఏర్పాట్లను పరిశీలిస్తానన్నారు. యువతకు వృత్తిపరమైన అవకాశాలు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో బహుళ సంస్థల్లో ఉపాధి కల్పనకు ప్రభుత్వం అధునాతన శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కేంద్రాలు వృత్తి శిక్షణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడ్డాయని 10వ తరగతి ఆపై విద్యార్హతలు ఉన్న విద్యార్థులకు అడ్మిషన్లు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాల్లో నిర్వహించబడే శిక్షణ విద్యార్థులకు ప్రాథమిక ఆవశ్యకతల నుంచి ప్రారంభించి ప్రొఫెషనల్ స్థాయికి చేరేవిధంగా శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. దరఖాస్తు చేయుటకు చివరి తేదీ ఈ నెల 31 వరకు పొడిగించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, టాటా కన్సల్టెన్సీ సంయుక్తంగా అధునాతన సాకేంతికకు కావాల్సిన ఈ క్రింది ఆరు కోర్సులలో నేరుగా ప్రభుత్వ ఐటిఐ కళాశాల, మన్ననూర్‌లో ప్రవేశాలు జరుగుతున్నాయని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

కొత్త కోర్సుల వివరాలు.. మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ -ఒక సంవత్సరం, ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ -ఒక సంవత్సరం, ఆర్టిసన్ యుసింగ్ అడ్వాన్స్ టూల్స్ -ఒక సంవత్సరం, బేసిక్ డిసైనర్, వర్చ్యువల్ వెరిఫైర్(మెకానికల్) -రెండు సంవత్సరాలు, అడ్వాన్స్ సీఎన్‌సీ మెషినింగ్ టెక్నీషియన్ - రెండు సంవత్సరాలు, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ - రెండు సంవత్సరాలు. అభ్యర్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా 'వాక్-ఇన్ -అడ్మిషన్స్' కొరకు ప్రభుత్వ ఐటిఐ, మన్ననూర్ కళాశాలలో ప్రతిరోజు ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 5గంటల లోపు కౌన్సిలింగ్ హాజరై అడ్మిషన్స్ పొందవచ్చు. మరిన్ని వివరాలకు 9492182944, 9951707945 సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ రాజ్ కుమార్, జిల్లా ఉపాధి కల్పన అధికారి రాఘవేందర్, మన్ననూరు ఐటిఐ ప్రిన్సిపాల్ లక్ష్మణ స్వామి, కల్వకుర్తి ఐటిఐ ప్రిన్సిపాల్ జయమ్మ పాల్గొన్నారు.



జిల్లాలో 33 కేంద్రాల్లో గ్రూప్-3 పరీక్షలు : కలెక్టర్

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహిస్తున్న గ్రూప్-3 రాత పరీక్షలకు విధులు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి, పరీక్షలు ప్రశాంతంగా సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి, తన కార్యాలయం నుండి, జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులతో గ్రూప్-3 పరీక్షలు పరీక్షల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు కే.సీతారామారావు, దేవ సహాయం, జిల్లా అడిషనల్ ఎస్పీ రామేశ్వర్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా నుండి 9792 మంది అభ్యర్థులు గ్రూప్-3, పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. నవంబర్ 17, 18 తేదీలలో జరిగే గ్రూప్-3 పరీక్షలకు జిల్లాల్లో 33 పరీక్షా కేంద్రాలను గుర్తించామని, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ మహేందర్ రెడ్డికి కలెక్టర్ తెలిపారు.

క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి కప్ : కలెక్టర్

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి కప్ అని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. నాగర్‌కర్నూల్ పట్టణంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ టార్చ్ ర్యాలీ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణానికి చేరుకోగా, సీఎం కప్ టార్చ్ ర్యాలీకి కలెక్టర్ ఘనంగా స్వాగతం పలికినారు. అనంతరం ఈ ర్యాలీ జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ దాకా కొనసాగిన సీఎం కప్ ర్యాలీలో ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, సుమారు 600మంది విద్యార్థిని విద్యార్థులు, క్రీడాకారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేయాలన్న సంకల్పంతో గ్రామీణస్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడాకారులను తయారు చేయాలన్న లక్ష్యంతో ఈ క్రీడలు నిర్వహిస్తుందన్నారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఉండే క్రీడాకారుల ప్రతిభను గుర్తించి వారిని రాష్ట్ర, జాతీయ, ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దే ప్రయత్నమే సీఎం కప్ ఉద్దేశమన్నారు. విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. సీఎం కప్ పట్ల విస్తృతంగా చైతన్యం కలిగించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి ఎక్కువమంది క్రీడాకారులు పాల్గొనేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి సీతారాం, వివిధ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు, సీనియర్ క్రీడాకారులు, ప్రజా ప్రతినిధులు, పలు రకాల క్రీడా అసోసియేషన్ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



కార్పొరేట్లకు రాయితీలు.. ప్రజలపై భారాలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు
- ప్రతి రైతుకు షరతులు లేని రుణమాఫీ చేయాలి
- సీపీఐ(ఎం) బలోపేతానికి ప్రతి కార్యకర్త పని చేయాలి

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

కార్పొరేట్లకు రాయితీలు.. పేద ప్రజలపై భారాలు మోతున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో శుక్రవారం సీపీఐ(ఎం) మండల ప్రథమ మహాసభల సందర్భంగా ఆయన పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం కేంద్రంలో మార్కెట్ యార్డ్ ఆవరణంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు పార్టీ మండల ప్రథమ మహాసభ శంకర అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా వర్ధం పర్వతాలు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ ప్రజల్ని విస్మరిస్తున్నాయన్నారు. దేశంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్ వ్యక్తులకు ఊడిగం చేస్తూ ప్రజలపైన భారాలు మోపుతూ నిత్యం నిత్యావసర వస్తువుల ధర లను పెంచుతూ పేద ప్రజలను నడ్డి విరిచే విధంగా పరిపాలన కొనసాగించడం సిగ్గుచేటన్నారు. ప్రజా ప్రభుత్వం అంటూ ఓదరగొడుతూ ప్రజా హక్కుల కోసం పోరాడే వారిని అరెస్టులు చేస్తూ వారి కుటిల బుద్ధిని నిరూపించుకుంటున్నాని దుయ్యబట్టారు. కళ్లపొల్లి మాటలు చెబుతూ కాలం వెళ దియడం తప్ప ఎన్నికల్లో చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యా యని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయలేదని, ఇప్పటికి రాష్ట్రవ్యాప్తంగా 50శాతం కూడా రుణమాఫీ కాలేదన్నారు. ఇలా ప్రవర్తిస్తే రాబోయే కాలంలో రైతులతో ప్రజలతో ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు, పెన్షన్ దారులకు రూ.400, మహిళలకు రూ.2500, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడంలో ప్రభుత్వం విఫలమయ్యిందని, రాష్ట్ర ప్రభుత్వం మాయమాటలతో కాలం వెళ్లబుచ్చుతుందన్నారు. రాష్ట్రంలో పేదలు గుడిసెలు వేసుకున్న వారందరికీ పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేసి పేదలైన ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికులా పనిచేసి గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎం.శ్రీనివాసులు, నరసింహ, శివ వర్మ సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎం.దశరథం, నాయకులు శంకరు, బాలస్వామి, సతీషు, చెన్నమ్మ, శేషమ్మ చంద్రకళ, రాముడు మండల నాయకులు పాల్గొన్నారు.



'దోమల పుట్టుక నివారణకు డ్రై డే పాటించాలి'

నవతెలంగాణ-బిజినేపల్లి



మండలంలోని లట్టుపల్లిలో ఇంటి ఆవరణలో దోమలు పుట్టకుండా నివారణ చర్యలో భాగంగా ప్రతి కుటుంబం నీటి వాడుక వస్తువులను ప్రతి శుక్రవారం పొడిగా ఉంచితే లార్వా నివారణతో పాటు దోమల పుట్టుక, దోమల పెరుగుదలను అరికట్టవచ్చునని లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ బి.ఆలోచన అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహిస్తున్నామని తెలిపారు. శుక్రవారం లట్టుపల్లి, మంగనూరు, గంగారం ఎర్రకుంట తండాలలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలతో ఇంటింటా దోమల లార్వ నివారణకు ఆబైట్ ఆయిల్ వితరణతో డ్రైడేను నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ తేజస్విని, పర్యవేక్షకులు శశికళ, బాలమణి, ఆరోగ్య కార్యకర్తలు టి.యాదగిరి, అబ్దుల్ సలీం, నగేష్, బొజ్జమ్మ, జ్యోతి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు
వ్యాధి నివారణకు టీకాలు వేయించాలి

- పశువైద్యాధికారి ఉదయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ - తిమ్మాజిపేట



రైతులు పశువులకు సీజన్‌లో సోకే గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయించడం తప్పనిసరి అని పశు వైద్యాధికారి ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని అప్పాజీపల్లి, అవంచ, లక్ష్మణ్ నాయక్ తండా, కోడుపర్తి, ఆర్‌సి తండాలలో శుక్రవారం పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు గ్రామాలలో శిబిరాలు నిర్వహించి 130 తెల్లజాతి 12 నల్లజాతి పశువులకు గాలికుంటు వ్యాధి నివా రణ టీకాలు వేశామన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి శ్రావణి సిబ్బంది తిరుపతయ్య, విజయ లలిత, యాదగిరి, శాంతయ్య, గోపాల మిత్రలు స్వామి, జగ్జీవన్, మన్మథ చారి ఉన్నారు.

సైన్స్ ఉపాధ్యాయుని విధుల నుంచి బహిష్కరించాలి



నవతెలంగాణ-పెంట్లవెల్లి

విధులకు డుమ్మా కొడుతున్న సైన్స్ ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు శెట్టిని విధుల నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేస్తూ జటప్రోల్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ ముందు శుక్రవారం ప్రజా సంఘాల నాయకులు ఈశ్వర్, ఎస్.హనుమంతు, డి.శేఖర్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

అనంతరం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులుకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు శెట్టి పాఠశాలకు రాకుండా విద్యార్థులకు విద్యను బోధించకుండా వేతనం తీసుకుంటున్న వెంకటేశ్వర్లు శెట్టిని విధుల నుంచి బహిష్కరించి నూతన ఉపాధ్యాయుని నియమించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద విద్యార్థినీ, విద్యార్థులు చదువుతున్నారని, వారికి ఇలాంటి విధులకు డుమ్మా కొడుతున్న ఉపాధ్యాయుడు ఉంటే విద్యార్థుల చదువులు ఎలా కొనసాగుతాయని వారు ప్రశ్నించారు.

చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకునే విధంగా పై అధికారుల పేర్లు చెప్పి విద్యా ర్థులను మోసం చేస్తున్న వెంకటేశ్వర్లు శెట్టి పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బి.శ్రీనివాసులు, రవి, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు ఎస్.తరుణ్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మాలల ఆత్మ గౌరవ సభ వాల్ పోస్టర్ విడుదల

నవతెలంగాణ - ఊరుకొండ

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో ఈనెల 27న నిర్వహించే మాలల ఆత్మగౌరవ సభకు మాల సోదరులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర మాలమానాడు కార్యదర్శి కంతం మనోహర్ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో మాలల ఆత్మగౌరవ సభ వాల్ పోస్టర్‌లను విడుదల చేశారు.కార్యక్రమంలో మాలమానాడు మండల అధ్యక్షుడు అల్లాడి నాగేష్, నీరటి ఆంజనేయులు, కంతం సందీప్ కుమార్, కంతం విజయుడు, బండి శ్రీకాంత్, కొడం సురేష్, కొడం రాజు, కొప్పుల హరీష్, మల్లేష్, కొండం విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 7న నిరసన దీక్షకు సిద్ధం

- మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఎమ్మెల్యేలు, మంత్రి, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పాలమూరు-రంగారెడ్డి ఎత్తి పోతల పథకంలోని రిజర్వాయర్ల నుంచి కాలువల ద్వారా నీటిని విడుదల చేసేందుకు క్యాలెండర్ ప్రకా రం ముందుకు వెళ్లాలని డిసెంబర్ 7లోపు పనులు పూర్తి చేయకపోతే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని ప్యాకేజీ-3 వద్ద డిసెంబర్ 7న నిరస న దీక్ష చేపడతానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవా రం జిల్లా కేంద్రంలోని ఆయన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం రిజర్వాయర్లు ఎప్పుడు నింపుతారని నార్లాపూర్, ఏదుల, వట్టెం, కర్వేన రిజర్వాయర్లను పూర్తిచేసి నీటిని విడుదల చేసేందుకు ప్రణాళిక ఉందా అని ప్రశ్నించా రు. 2004లో ప్రాజెక్టు పనులు ప్రారంభించే సంద ర్భంలో రిజర్వాయర్లలో నాలుగు మోటర్లు 800 క్యూ సెక్కుల నీటిని 24 వేల మెగావాట్ల విద్యుత్తుతో ప్రణాళికలను సిద్ధం చేయడం జరిగిందని ఆ తరు వాత ఐదు మోటర్లు 30 వేల మెగావాట్ల విద్యుత్తు కోసం ప్రణాళికను సిద్ధం చేసి కాలువల సైజును తగ్గించారని ఆయన మండిపడ్డారు. రిజర్వాయర్లలో మోటర్లు బిగించడం జరిగిందని వాటి ద్వారా కాలు వలకు నీటిని సరఫరా చేసే అవకాశం ఉన్న ఎందు కు సరఫరా చేయడం లేదని ఎమ్మెల్యేలను, మంత్రిని నిలదీశారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఇటీవల సమీ క్ష సమావేశం నిర్వహించారని హడావుడిగా 8 కార్య క్రమాలను ఏర్పాటు చేసుకొని నామమాత్రంగా సమీ క్ష చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. జిల్లా వాసి ముఖ్యమంత్రిగా ఉండడం మంత్రి జూప ల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలకు ఈ ప్రాంతంపై ప్రేమ ఉంటే వీరంతా కలిసి ప్రాజెక్టుల వద్ద తిష్ట వేసి పనులు పూర్తి చేయాలని కోరారు. పంట



కాలువలు ఏర్పాటు చేయకుండా నీటి సరఫరా పూర్తిగా సాధ్యం కాదని వీటిపై దృష్టి సారించి ఒక క్యాలెండర్ ప్రకా రం పని చేయాలని డిమాండ్ చేశారు. తన హయాం లో ప్రారంభించిన కల్వకుర్తి ఎత్తిపోతల పథకం నేడు రైతులకు వరంగా మారిందని రిజర్వాయర్లో మోట ర్లు నీట మునిగినా అధికారులు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు పండించిన పత్తి కొనుగోలుపై ప్రభుత్వం దృష్టి చారించాలని, గతంలో రూ.7,500లకు ప్రభుత్వం కొనుగోలు చేస్తే నేడు రూ.5వేలకు కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న ప్రజలు, రైతుల సమస్యలపై ఎందుకు దృష్టి సారించడం లేదని, రైతుబంధు ఎందుకు జమ చేయడం లేదని ప్రశ్నించారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి హుందాతనాన్ని మరిచి విమర్శ లకే పరిమిత మవుతున్నారని, ఒకవైపు పాలసీ నిర్ణ యాలు మంత్రులు ప్రకటించడం దారుణమని, పాల సీ నిర్ణయాలను క్యాబినెట్ లేదా ప్రభుత్వం వేసిన కమిటీ ప్రకటించాలని ఆయన గుర్తు చేశారు. కృష్ణా నది పరివాహక ప్రాంతం 69శాతం ఉన్న తెలంగాణ కు దక్కాల్సిన నీటి వాటాను సద్వినియోగం చేసుకో వడంలో వాటికి కావాల్సిన రిజర్వాయర్లను నిర్మించ డంలో పాలకులు ఎందుకు దృష్టి సారించడం లేదని నిలదీశారు. పంట నష్టపరిహారంపై నివేదికలు సకా లంలో అందిస్తే రైతులకు లబ్ధి చేకూరుతుందని, నిర్లక్ష్యం వల్లే రైతులకు లబ్ధి చేకూరడం లేదన్నారు. సమావేశంలో నాయకులు అర్థం రవి, నాగం శశిధర్ రెడ్డి, బాలగౌడ్, తిమ్మాజీపేట పాండు, లక్ష్మయ్య, అహ్మద్ పాషా, సత్యం, భీముడు, విష్ణు, వెంకట స్వామి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సును బైక్ ఢీకొని యువకుడు మృతి

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామ సమీపంలో ఆర్టీసీ బస్సును బైక్ ఢీకొని సంపంగి గిరిబాబు అలియాస్ శైలేష్ అనే యువకుడు, సాయికుమార్ తీవ్ర గాయాలైనట్లు స్థానిక పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రామచంద్రయ్య, పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. వెన్నచర్ల గ్రామానికి చెందిన సంపంగి హన్మంత్ చిన్న కుమారుడు సంపంగి గిరిబాబు అలియాస్ సైలేష్ (18), తెలుగు సాయి కుమార్ ఇద్దరు బైక్ మీద వెన్నచర్ల గ్రామం నుండి బండరాయిపాకుల గ్రామం దగ్గర ఆర్టీసీ బస్సు క్రాస్ చేయబోయి బస్సు కు ఢీకొట్టగా సంపంగి రాంబాబు(సైలేష్)కి తీవ్రంగా గాయమై పొట్టలో నుంచి పేగులు బయటికొచ్చాయి. అంబులెన్స్‌కు ఫోన్ చేయగా వీరిని నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు హెడ్‌కానిస్టే బుల్ తెలిపారు. సంపంగి రాంబాబు మృతి చెందాడని, సాయికుమార్ చికిత్స పొందుతున్నాడని, మృతుడు సంపంగి రాంబాబు అన్న రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

నవతెలంగాణ
4
నారాయణపేట
శనివారం | అక్టోబర్ 19, 2024 | www.navatelangana.com

అక్టోబర్ 21 నుంచి జిల్లాలో ..

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు



నవతెలంగాణ - నారాయణపేట

అక్టోబర్ 21 నుంచి పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషలలో ఆన్లైన్ లో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా అక్టో బర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే సంద ర్భంగా సంస్మరణ కార్యక్రమాలను అక్టోబర్ 21 నుంచి అక్టోబర్ 31వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆన్లైన్ లో వెబ్ సైట్ లింక్ ద్వారా వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యాసరచన పోటీలు మూడు భాషల్లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో వ్యాస రచన పోటీలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, పోలీస్ అమర వీరులను స్మరిస్తూ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహణ పోలీస్ అమర వీరుల కుటుంబాలకు దగ్గరికి వెళ్లి వారి త్యాగాలకు గుర్తుగా నివాళుల ర్పిం చడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ నెల 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు పబ్లిక్ స్థలాల్లో, పోలీస్ అమరవీరుల గురించి తెలుపుతూ పోలీస్ కళా బృందంతో పాటల కార్యక్రమాలు నిర్వహించడం, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేష న్‌ల పరిదిలోని ప్రధాన కూడళ్ల వద్ద పోలీస్ అమరవీరుల బ్యానర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 21న పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పో లీస్ అమరవీరుల సంస్మరణను ఘనంగా నివాళులర్పిస్తూ స్మృతి పరేడ్, పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

పాఠశాల,కళాశాలల సమయానికి ..

బస్సు సౌకర్యం కల్పించాలి : ఎస్ఎఫ్ఐ



నవ తెలంగాణ - నారాయణపేట

సమయానికి బస్సు సౌకర్యం కల్పించాలి కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బస్ డిపో ట్రాఫిక్ ఇన్స్పెక్షన్ శైలమ్మకు విద్యార్థి నాయకులు, విద్యార్థులు వినతి పత్రం సమ ర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు జిల్లా కోకన్వీనర్ పవన్‌కుమార్ మాట్లాడుతూ పేట జిల్లాలోని అన్ని గ్రామాలకు బస్సులను పాఠ శాల, కళాశాల సమయాలకు నిర్వహించాలని గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యా ర్థులు నారాయణపేట జిల్లా కేంద్రానికి ఎక్కువ సంఖ్యలో వస్తున్నారని, కానీ దసరా సెలవుల తర్వాత పాఠశాలలు ప్రారంభమై 4 రోజులు గడుస్తున్న గ్రా మీణ ప్రాంతాలకు బస్సులు లేక విద్యార్థులు సమయానికి పాఠశాలకు, కళా శాలకు చేరుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు ప్రతి నెల బస్సు పాస్‌కు డబ్బులు కట్టి పాస్ రెన్యువల్ చేసిన కూడా బస్సులు సమయానికి రాకపో వడంతో అట్టి డబ్బులు వృథా అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేద,మధ్యతరగతి విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి దాపురిం చిందన్నారు. తక్షణమే డిపో మేనేజర్ స్పందించి నారాయణపేట జిల్లా వ్యా ప్తంగా అన్ని గ్రామాలకు సమయానికి బస్సులు నడపాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భాను ప్రసాద్, శివకుమార్, బాలకృష్ణ, నరేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు జాజాపూర్ విద్యార్థులు



నవ తెలంగాణ - నారాయణపేట

కేంద్రంలోని మినీ స్టేడియం లో తేదీ 17 - 10 - 24 రోజు 68 వ ఎస్ జి ఎఫ్ నారాయణపేట పేట్ మండల్ లెవెల్ టోర్నమెంట్ సెలక్షన్ వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జాజాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్ -17 వాలీబాల్ విభాగంలో జిల్లా స్థాయికి ఎంపిక కావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ నర్సిములు మాట్లాడుతూ విద్యార్థులు జిల్లా స్థాయి లో రాణించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావాలని, పాఠశాలకు, గ్రామానికి పేరు తేవాలని కోరారు. జిల్లా స్థాయికి వాలీబాల్ అండర్ -17 విభాగానికి ఎంపికైన బాలికలు రాఘవేణి, మానస 9వ తరగతి విద్యార్థులు, సంధ్య 8వ తరగతి, జిల్లాస్థాయిలో వాలీబాల్ విభాగంలో బాలురు అఖిల్ 10వ తరగతి శివ సాయి 10వ తరగతి గౌతమ్10వ తరగతి విద్యార్థులు ఎంపికయ్యారు. విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికకావడం పట్ల గ్రామంలోని ప్రజలు, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో విజయ, మధు సూదన్ రావు, హెచ్. భాను ప్రకాష్, లక్ష్మణ్, నరసింహ, ప్రతాప్, మంగళ, నిర్మల, శిరీష, రఘు, రామేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరస్యతపై అవగాహన



నవతెలంగాణ - మక్తల్

ఏపీజీవీబీ చిన్న పొర్ల బ్రాంచ్ ఆధ్వర్యంలో మక్తల్ మండలంలోని మాద్వార్ గ్రామంలో శుక్రవారం ఆర్థిక అక్షరస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా చిన్న పొర్ల ఏపీజీవీబీ బ్రా ంచ్ మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు అందించిన అన్ని రకాల సౌకర్యాలు ప్రతి ఖాతాదారుడు ఇన్సూరెన్స్ చేసుకోవాలని, ప్రతి సంవత్సరం 436 ఇన్సూరెన్స్ 20 రూపాయల ఇన్సూరెన్స్ 1000 ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్, అటల్ పింఛన్ యోజన చేసు కోవాలని సూచించారు. డిపాజిట్లు, పొదుపులు కట్టుకోవాలని ప్రతి ఖాతాదారుడు ఏటీఎం కార్డు వాడాలని, సమయం ఆదా చేసుకోవాలని సూచించారు. ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసుకోవాలని, మొబైల్ బ్యాంకింగ్ సేవలపై వివరించారు. బ్యాంకు రుణాలు సకాలంలో రెన్యువల్ చేసుకోవాలని , సామాజిక భద్రత పథకాలను ప్రతి ఖాతాదారుడు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ దుర్గ ప్రసాద్ , ఏపీజీవీబీ సురేష్ రెడ్డి , బ్యాంకు మిత్ర గుడిసె రాజు గ్రామస్తులు, రైతులు యువకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం



నవ తెలంగాణ - మరికల్

మండల కేంద్రంలోని ప్రతిభ హై స్కూల్ లో 2015 సంవత్సరం నుంచి 2024 సంవత్సరం వరకు తెలుగు ఉపాధ్యాయునిగా విద్యా ర్థులకు తమ సేవలను అందించిన శ్రీనివాసులు 2024 డీఎస్సీ ఫలి తాల్లో ఉద్యోగం రావడంతో సం తోషం వ్యక్తం చేస్తూనే, మరొ పక్కా తన ఆవేదన వ్యక్తం చేశారు. కన్న తల్లి లాంటి పాఠశాలను వదిలి వెళ్లడం చాలా బాధాకరమని అన్నారు. తాను ఎక్కడ ఉన్నా ప్రతిభ పాఠశాలను ఎప్పుడు మరు వలేనని, గుర్తు చేస్తుంటానని అన్నారు. తనకు సహకరించిన పాఠశాల కరస్పా ండెంట్ హను మంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే సహ కరించిన తోటి ఉపా ధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు. ఈ విష యమై కరెస్పా ండెంట్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు 9 సంవత్సరాల పాటు తమ పాఠశాలకు సేవలు అందించారని , తను ఎక్కడ ఉన్నా విద్యా ర్థులకు బోధన అందించాలని కోరారు. ఉపాధ్యాయుడు శ్రీనివాసులును సన్మా నించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రవీణ్, శ్రీదేవి ,చెన్నారెడ్డి, సత్య న్న, మిర్జా, నికిత , విజయశ్రీ ,పుష్పలత, విద్యార్థి, విద్యార్థినీలు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలి : డీఎంహెచ్ ఓ



నవ తెలంగాణ - నారాయణపేట

ప్రపంచ ధర్మశాల, పాలియేటివ్ కేర్ డే ను పురస్కరించుకొని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పాలి యేటివ్ కేర్ లో డీఎం హెచ్ ఓ డాక్టర్ కే. సౌభాగ్య లక్ష్మి శుక్రవారం రోగుల చేత కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోగులకు వైద్య సిబ్బంది అందు బాటులో ఉండి సేవలందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.సౌభాగ్య లక్ష్మీ అన్నారు. ప్రపంచ ధర్మశాల దినోత్సవం సందర్భంగా స్థానిక పీసీయూ కేంద్రంలో పాలియేటివ్ కేర్ దినోత్సవం నిర్వహించి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డా.రాఘ వేందర్ ప్రాజెక్ట్ ఆఫీసర్, టీ. బిక్షపతి డిపిఓ, ఎస్ హెచ్ ఎం వసంత, కోఆర్డినేటర్ , పాలియేటివ్ కేర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మక్తల్ ఎస్సై - 2 ఆచారి



నవతెలంగాణ - మక్తల్

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని , యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాహన చోదకులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని మక్తల్ ఎస్సై 2 ఆచారి సూచించారు. శుక్రవారం మక్తల్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ 2 ఆచారి మాట్లాడుతూ సైబర్ నేరాల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ గుర్తుకురావాలని సూచించారు. కొంత మంది సైబర్ నేరగాళ్లు ప్రజలకు వివిధ బ్యాంకుల లోగోలను వాట్సాప్ చేస్తూ వివరాలు అడుగుతున్నారని ,అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సెల్ఫోన్లో ఎలాంటి లింక్స్ వచ్చిన ఓపెన్ చేయరాదని, ఆన్ లైన్ రుణాలను తీసుకురాదని, ఆన్లైన్ రుణ యాప్ల ఉచ్చులో పడి మోసపోరాదని, పండుగల సమయంలో గిఫ్ట్ ప్యాక్‌లు వచ్చాయని, లాటరీ వచ్చిందని కొంత డబ్బు పంపిస్తే మీకు రిటర్న్ అమౌంట్ పంపిస్తామని, సైబర్ నేర గాళ్ల ఆశ చూపుతారని , వీటిపై అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. ప్రజలు ఒకవేళ సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని కోరారు. యువత మత్తు పదార్థాలైనా గంజాయి, డ్రగ్స్, మద్యానికి దూరంగా ఉండాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ, వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, త్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీ బలరాం, పీసీ నరేష్, హెచ్‌జీ శ్రీహరి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ - మక్తల్

పట్టణం లోని సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల ఉట్కూర్ శాఖలో శుక్రవారం షీ టీం పోలీసులు మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులు, ర్యాగింగ్, బ్లాక్మెయిలింగ్, సోషల్ మీడియా ద్వారా సెల్ఫోన్లో బ్యాడ్ రాంగ్ కాల్స్ , తప్పు సందేశాలు తదితర సమస్యలపై విద్యార్థులకు షీ టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య మాట్లాడుతూ... మహిళలకు విద్యార్థులకు షీ టీమ్ పోలీసులు అండగా ఉంటారని , ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా షీ టీమ్ పోలీసులను నేరుగా సంప్రదించవచ్చునని పేర్కొన్నారు. లేదంటే షీ టీం నెంబర్ 8712670398 కి ఫోన్ చేసి సమస్యని చెప్పవచ్చునని, కంప్లైంట్ ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం షీ టీం ప్రధాన ఉద్దేశం అని అన్నారు. అలాగే ఏహెచ్‌టీయూ మానవ అక్రమ రవాణా జరగకుండా నివారించుటకు పనిచేస్తుందని, మానవ అక్రమ రవాణా చేసి అవయవాలు అమ్మడం, వెట్టిచాకిరీ చేయించడం, వ్యభిచారం, బాల్య వివాహాలు తదితర వి జరగకుండా ఏహెచ్‌టీయూ పనిచేస్తుందన్నారు. అలాగే జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఒంటరి మహిళలు, వేధింపులకు గురైన వారికి, చైల్డ్ మ్యారేజెస్ సంబంధించిన మహిళలకు విద్యార్థులకు భరోసా సెంటర్లో కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందని , బాధిత మహిళలు భరోసా సెంటర్‌ను సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. అమ్మాయిలకి, మహిళలకి ఏ ఇబ్బంది ఎదురైనా నిర్భ యంగా షీ టీమ్ ని సంప్రదించాలని షీ టీమ్ పోలీసులు కోరారు. ఈ కార్యక్ర మంలో షీ టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య, కళాశాల ప్రిన్సిపాల్ మంజుల, ఉపాధ్యాయులు, భరోసా సెంటర్ టీమ్ ప్రమీల, దేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

మురహరిదొడ్డిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవ తెలంగాణ - క్రిష్ణా

ఐకేపీ ఆధ్వర్యంలో మండలంలోని ముర హరిదొడ్డి గ్రామంలో వరి కొను గోలు కేంద్రాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు.. మహిళా సంఘం సభ్యుల ఆధ్వ ర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారం భించినట్లు తెలిపారు. మురహరి దొడ్డి గ్రామంతో చుట్టూ ఉన్నా గ్రామాల రైతులు కర్ణాటక ,రాష్ట్ర రాయచురు జిల్లా కేంద్రానికి చెందిన దళారుల చేతులో మోస పో కుండా ఉండేందుకు, ప్రభుత్వం ఏ గ్రేడ్ వరి ధా న్యాలకు క్వింటాల్‌కు రూ 2320తో పాటు ఎన్ని కలు ముందు ఇచ్చిన హామీ ప్రకారం క్వింటాల్‌కు రూ. 500 బోనస్, ఇచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.బీ గ్రేడ్ వరి ప్రతి క్వింటాల్‌కు రూ. 2300లు కొనుగోలు చేసి రైతులు అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ దేవేంద్రప్ప, ఏపీఎం బసవ రాజ్, గ్రామ సంఘ అధ్యక్షురాలు పార్వతి, శంక్రమ్మ , నాయకులు రాకేష్, ప్రతాప్, బొడ్డు బాలప్ప, బాబు, మహిళా సంఘాలసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు.. వారాంతపు సెలవులు అమలు చేయాలి

- ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్. కిరణ్



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు వారాంతపు సెలవులు అమలు చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్. కిరణ్ డిమాండ్ చేశారు.శుక్రవారం మక్తల్‌లో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (అనుబంధం ఐఎఫ్‌టీయూ) కమిటీ ఆధ్వర్యంలో మక్తల్ మున్సిపల్ కార్యాలయంలో గేట్ ధర్నా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జీ రాజు అధ్యక్షత వహించగా ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు యస్ కిరణ్ మాట్లాడుతూ సబ్బులు , చెప్పులు , నూనెలు , బట్టలు ఇవ్వాలని వారాంతపు సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మక్తల్ పట్ట ణంలో జనాభా పెరిగిందని, చెత్త పెరిగిందని తొలగించే కార్మికుల సంఖ్య మాత్రం పెరగడం లేద న్నారు. 80 మంది కార్మికుల అవసరం ఉండగా 40 మంది కార్మికులతో ప్రస్తుతం పని చేస్తున్నారన్నారు. రెండు సంవత్సరాలు గడిచిన కార్మికులకు సంబంధించిన సబ్బులు, నూనెలు, బట్టలు, చెప్పులు ఇవ్వకుండా కాలం వెల్లదీస్తున్నారన్నారు. సేఫ్టీ కిట్స్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ వార్షిక బడ్జెట్లో మునిసిపల్ కార్మికులకు కేటాయించిన నిధులు ఏమయ్యాయో తెలియడం లేదన్నారు. వెంటనే కార్మికులకు రావాల్సిన నూనెలు, సబ్బులు, దుస్తులు , చెప్పులు, సేఫ్టీ కిట్స్ ఇవ్వాలన్నారు. పీఎఫ్ అమలు కాని కార్మికులకు పీఎఫ్ అమలు చేయాలని, మున్సిపల్ కార్మికులకు వారాంతపు సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ హాస్పిటల్ అటాచ్మెంట్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు కే. రాములు ,ఈశ్వరయ్య , దోగి అశోక్ , రవి , జీ. కృష్ణయ్య ,ఆకాశ్ , హన్మంతు , రామలింగం , వెంక టేష్ ,డీ. నర్సింలు , బండారి మల్లేష్ , జగ్గలి బాబు, జగ్గలి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

- ఇన్‌చార్జీ వైద్యాధికారి బెంజమిన్



నవ తెలంగాణ - నర్వ

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు విధిగా వేయించాలని ఇన్చార్జి పశు వైద్యాధికారి బెంజమిన్ సూచించారు. శుక్రవారం నర్వ మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శని వారం నర్వ మండల కేంద్రంలో పశువులకు గాలి కుంటు నివారణ టీకాలను వేయడం జరుగు తుందన్నారు. ముందస్తుగా నివారణ టీకాలు వేసు కోవడం ద్వారా పశువులు వ్యాధుల బారిన పడ కుండా కాపాడుకోవచ్చునని అన్నారు. మండల కేంద్ర ంతో పాటు చుట్టుపక్కల గ్రామాల రైతులు పశువులకు టీకాలు వేయించాల అన్నారు. ఈ కార్యక్ర మంలో పశువైద్య సహాయకులు అరవింద్, వెంక టేష్, గోపాల మిత్రులు బాలకృష్ణ, తిరుమలేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



నవ తెలంగాణ - క్రిష్ణా

జాతీయ పశురోగ నివారణ కార్యక్రమంలో భాగంగా పశువులకు గాలి కుంటువ్యాధి నివారణ టీకాలు వేయించాలని పశు వైద్యశాల సిబ్బంది లింగన్న తెలిపారు. శుక్రవారం మండలంలోని మురహరి దొడ్డిలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే నెల 15 తారీకు నుంచి వచ్చే నెల 14 వరకు మండలంలోని అన్ని గ్రామాలలో పశువులకు టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. మండలం లోని పాడి రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందుగానే టీకాలను వేయించాలని సూచించారు.

జిల్లాలో మత్స్య సంపద పెంచాలి : కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా మత్స్య శాఖ కార్యాల యంలో నాగర్ కర్నూలు జిల్లా నుంచి వచ్చిన జిల్లా మత్స్య శాఖ అధికారి సయ్యద్ అతికుర్ రహమాన్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీక రించారు. అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకెను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మత్స్య సంపద పెంచి మత్స్యకారులకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.

డీఎఫ్ఓకు ఘన స్వాగతం..

నారాయణపేట జిల్లా కేంద్రానికి నూతనంగా జిల్లా మత్స్య శాఖ (డీ ఎఫ్ ఓ) అధికారి గా రెహమాన్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా డీ ఎఫ్ ఓ రెహమాన్ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నారాయణపేట జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఏ.కాంత్ కుమార్ కార్యాలయంలో పూల బొకె ను అందించి స్వాగతం పలికారు.

వ్యవసాయ విస్తరణ అధికారుల..

సమస్యలను పరిష్కరించాలి

- బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్



నవ తెలంగాణ - మరికల్

తక్షణమే వ్యవసాయ విస్తరణ అధికారుల సమస్యలను పరిష్కరించాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ కోరారు. శుక్రవారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ గత కొన్ని నెలలుగా వ్యవసాయ విస్తరణ అధికారులు తమ ఇబ్బం దులపై ప్రభుత్వానికి విన్నవిస్తుంటే కనీసం సొంత శాఖ మంత్రి పొంగులేటి గారికి సోయి లేదన్నారు.వ్యవసాయ శాఖలో ముఖ్య పాత్ర పోషిస్తూ, చాలీ చాలని జీతాలతో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తున్న ఏఈవోలకు ప్రజా పాలనలో కనీసం జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితి నెల కొనడం దారుణ మన్నారు. ప్రజా పాలన, ఇందిరమ్మ పాలన అంటూ నిత్యం ప్రజల్ని వంచిస్తున్న ప్రభుత్వం వ్యవసాయ ఉద్యోగులకు జీతాలు ఎందుకివ్వలేదో చెప్పాలని ప్రశ్నించారు. తక్షణమే ఏఈవో లకు ట్రావెల్ అలవెన్సు అమలు చేసి వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

భగవద్గీత కంఠస్థ పోటీలు



నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో తిరుమల తిరుపతి దేవస్థానములు- హిందూ ధర్మ ప్రచార పరిషత్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఆధ్వర్యంలో మరికల్‌లో నిర్వహిస్తున్న భగవద్గీత కంఠస్థ పోటీల కార్యక్రమం తేదీ 1 డిసెంబర్ 2024 ఉదయం 10 గంటలకు శ్రీ వాణి హై స్కూల్, మరికల్‌లో ఉమ్మడి జిల్లా టీటీడీ కార్యక్రమ నిర్వా హకులు డాక్టర్ ఉత్తరపల్లి రామాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది. శుక్రవారం అందుకు సంబంధించిన గీత పోటీల కరపత్రాలను శ్రీవాణి హై స్కూల్ లో విడుదల చేశారు. భగవద్గీత పుస్తకాలను తిరుమల తిరుపతి దేవస్థానముల ద్వారా శ్రీవాణి హై స్కూల్ విద్యార్థులకు అందజేయడం జరిగిందని ఉత్తర పల్లి రామాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవద్గీత చదవడం వల్ల విద్యార్థి దశలోని ఉన్నతమైన భావాలని అలవర్చుకోవచ్చని భావించి టిటిడి, పుస్తకాన్ని ముద్రించి ఉచితంగా అందచేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ విన్నతమ్మ, వెంకటేష్ శర్మ, టిటిడి ధర్మాచార్యులు ఎం శ్రీ రాములు ,తిరుమల తిరుపతి దేవస్థానములు ధార్మిక మండలి సభ్యులు, మాలే శ్రీరా ములు, డీ కృష్ణయ్య, నరేష్, రామచందర్ గౌడ్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

'పంట నష్టం సర్వేలో అవకతవకలు'

నవ తెలంగాణ - నర్వ

మండలంలోని రాయికోడ్ గ్రామంలో వర్షానికి నీటిలో ముంపునకు గురైన పంటల సర్వేలో గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారితో పాటు మండల వ్యవసాయాధికారి అవకతవకలకు పాల్పడ్డారని రైతు రామాంజనేయులు గౌడ్ తో పాటు పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. పంట నీట మునిగిన సమ యంలో ఏ ఈ ఓ,ఏ ఓ లను పొలం దగ్గరకు తీసుకువెళ్లి సమస్యను వివరించి అవసరమైన డాక్యుమెంట్‌లను అందజేశారు. పంట నష్టం అంచనాలు వేసి లబ్ధిదారుల జాబితాను తయారుచేసే విషయంలో వ్యవ సాయ శాఖ అధికా రులు కొంతమంది రైతులతో కమీషన్లు మాట్లాడుకుని ఎలాంటి పంట నష్టం జరగని, అసలు పంట వేయని రైతులను లబ్ధిదారులను జాబితాలో చేర్చి నిజమైన లబ్ధిదారులకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై వ్యవసాయ అధికారులను ప్రశ్నిస్తే ప్రభుత్వ నిబంధనల మేరకు సర్వే చేశామని చెబుతున్నారని పేర్కొన్నారు. పంట నష్టం అంచనాలు విషయంలో లబ్ధిదారుల పంటలు రీ సర్వే చేయాలని, అర్హులైన రైతుల పంటలు కూడా పరి శీలించి లబ్ధిదారుల జాబితాలో చేర్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సర్వే విషయంలో అవకతవకలకు పాల్పడిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రైతులు రెండు మూడు సార్లు పంటలు నీట మునిగి నష్టపోయారని వాపోయారు. మళ్లీ వేల రూపాయలు పెట్టుబడి పెట్టి నాట్లు వేశామని, లేట్ గా నాట్లు వేయడం వలన నవంబర్ చివరి నాటికి కోతకు వస్తుందని, దిగుబడి కూడా తగ్గుతుందని రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు.

సజావుగా పరీక్షలు నిర్వహించేందుకు ..
చర్యలు చేపట్టాలి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహిస్తున్న గ్రూప్ -3 రాత పరీక్షలకు విధులు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా చర్యలు తీసు కోవడం జరుగుతుందని కలెక్టరు బీ.ఎం. సంతోష్ అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి తన కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులతో గ్రూప్ 3 పరీక్షల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పరీక్షల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ, జిల్లా నుండి 8700 మంది అభ్యర్థులు గ్రూప్ 3, పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. నవంబర్ 17, 18 తేదీలలో జరిగే గ్రూప్ 3 పరీక్షలకు జిల్లాల్లో 25 పరీక్షా కేంద్రాలను గుర్తించామని, పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు 25 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లు, 29 మంది అబ్జర్వర్లు, 05 మంది అబ్జర్వర్లను నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ మహేందర్ రెడ్డికి కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, పరీక్షల కోఆర్డినేటర్ రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో పోరాటాల్ని ఆపలేరు

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి

జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా కేంద్రానికి మంత్రి పొన్నం ప్రభాకర్ వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఇచ్చిన రైతు బంధు, రుణమాఫీని వెంటనే పూర్తిగా అమలు చేయాలని అట్టి విషయంపై మంత్రికి వినతి పత్రం ఇవ్వడానికి బయలుదేరిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్‌ను తన నివాసం వద్ద అక్రమంగా అరెస్టు చేసి పట్టణ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ విష యాన్ని తెలుసుకున్న నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా మంత్రికి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన రైతు రుణమాఫీ, రైతు బంధు పథకం అమలు చేయాలని ఈ విషయంపై వినతిపత్రం సమర్పించడానికి వెళ్తున్న సమయంలో రాజ్యాంగ విరుద్ధంగా పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సమంజసం కాదన్నారు. అక్రమ అరెస్టులతో నడిగడ్డ హక్కుల పోరాట సమితి చేస్తున్న పోరాటాలను ఆపలేరని ఈ సందర్భంగా అన్నారు. రైతులకు ఇచ్చిన హామీ కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని, దసరా కంటే ముందు అమలు చేస్తామన్న రైతుబంధు పథకం అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని, రైతులకు పూర్తిగా 2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి మాట తప్పారని, ఇట్టి విషయంపై త్వరలోనే రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డహక్కులపోరాటసమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ - గట్టు

రోజువారి కూలి రూ. 850లు చెల్లించాలని కోరుతూ తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన 16 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లా ఎంజీ నర్సింలు మాట్లాడుతూ 16 అక్టోబరు 2024 రోజున ప్రపంచ ఆహార దినము కాదు ఇది ప్రపంచ కూలీల ఆకలి దినంగా ఆకలి రోజుగా పరిగణించాలని, పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా కూలీలకు రోజువారి వేతనము స్త్రీ పురుషులకు సమానంగా రూ.850 లు చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేస్తున్న కూలీలకు వ్యక్తిగత జాబ్ కార్డు ఒక ఆర్థిక సంవత్సరములు 200 రోజులు పని కల్పించే విధంగా జాబ్ కార్డు ఇవ్వాలని అన్నారు. కూలి డబ్బులు వారం రోజులు లోపే కూలీలకు అందించాలన్నారు.కూలీలు పనిచేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు శాశ్వత వికలత్వం, ఒకవేళ మరణించిన ఆ కుటుంబానికి రూ. 5 లక్షల బీమ సౌకర్యం కల్పించాలన్నారు. మహిళలకు ప్రసూతి ప్రయోజన పథకం కింద నెలకు రూ.10,000 రూపాయలు చొప్పున ఐదు నెలలకు రూ.50 వేలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలోని మాజీ మండల అధ్యక్షుడు విజయస్వామి చాగదోని గ్రామ మాజీ సర్పంచ్ముని చంద్ర గౌడ్ మండల ఎస్సీల అధ్యక్షుడు ఏ ఆనంద్ కూలీ లు వై హనుమంతు, జీ. శివరాజు , జీ జయప్ప బొడ్డు హనుమంతు, బీ.లక్ష్మి నర సమ్మ ,రాజు పాల్గొన్నారు.

గొర్లఖాన్‌దొడ్డిలో వైద్య శిబిరం



నవతెలంగాణ - గట్టు

మండల భవిష్య భారత్ ఎల్ టీ ఐ మినీ ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని గొర్లఖాన్ దొడ్డి, తప్పేట్లమోర్సు గ్రామాలలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ కమిటీ హాల్ వద్ద డాక్టర్ మురళీధర్ హెల్త్ చెకప్ చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు అవ సరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు. బీపీ , షుగర్ టెస్టులు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ విష్ణు , స్టాఫ్ నర్స్ రాగిణి, కమ్యూనిటీ ఆర్గనైజర్ కే పరమేష్ ఆచారి, ఆశా కార్యకర్తలు జయమ్మ, గోవిందమ్మ, సుజాత అంగన్వాడీ టీచర్ లక్ష్మీదేవి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరం ..

గట్టు మండలంలోని రాయపురం గ్రామంలో సమగ్ర గ్రామీణ అభివృద్ధి ఐ వి డి పి భాగంగా, ఎల్ టి ఐ మైండ్ ట్రీ సహకారంతో భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 18-అక్టోబర్-2024 శుక్రవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో 133 ఆరోగ్యం బాగాలేని పశువులకు వైద్య పరీక్షలు చేసి ఎఫ్ ఎం టీ టీకా, ఇంజక్షన్ మందులు పశువులకు వేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంసెస్ పృథ్వి , గోపాల మిత్రలు నాయుడు భీమన్న భవిష్య భారత్ సిబ్బంది లైవ్లీహుడ్ ఆఫీసర్స్ వెంకటేశ్వర్లు, హరి కృష్ణ, కమ్యూనిటీ ఆర్గనైజర్ వినోద్ గ్రామ రైతులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందించిన కలెక్టర్



నవతెలంగాణ - గట్టు

మండలం నుంచి వివిధ ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్ సీట్లు సాధించిన 6 మంది విద్యార్థులను కలెక్టర్ బీ.ఎం సంతోష్ అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిద్దలూరు వెనకబడిన మండలం గుర్తుండే కట్టు మం డలం ఇలాంటి మండలంలో ఎంబీబీఎస్ సీట్లు తో పాటు బీఎస్ అభ్యర్థులు ఆర్థిక గౌరవం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. విద్యార్థులు వచ్చిన దాని సద్విని యోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జిల్లాను ప్రథమస్థానంలో నిలుపాలి

- పోటీ పరీక్షలకు అన్ని రకాల శిక్షణలు
- మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

జిల్లా విద్యార్థులందరికీ పోటీ పరీక్షలలో అన్ని రకాల శిక్షణలు అందించి జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా కృష్ణవేణి చౌక్ వద్ద నిర్వహించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు , బలహీన వర్గాలకు అన్ని రంగాలలో ప్రాధాన్యం కల్పిస్తుందని అన్నారు.ఇందులో భాగంగా బీసీ అభ్యర్థి నీలి శ్రీనివాసులును జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులుగా నియమించడం జరిగిందన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గద్వాల జిల్లాలో రాబోవు కాలంలో విద్యార్థులకు అండగా ఉండి నిరుద్యోగులందరికీ పోటీ పరీక్షలలో అన్ని రకాలుగా శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలలో జిల్లాను మొదటి స్థానంలో నిలుపాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి జిల్లాలోని అన్ని ప్రాజెక్టులకు అభివృద్ధి పరిచి రైతుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, జూరాల, నెట్టెంపాడు, తుమ్మిళ్ల తదితర ప్రాజెక్టులను అభివృద్ధిపరిచి రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. బడుగు , బలహీన వర్గాల ఉన్నతి కోసం ప్రభుత్వం ఉన్నత పదవులలో అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రజాపాలన కార్యక్రమం చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతుందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన అన్ని గ్యారెంటీలను అమలు పరచడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారని అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 10 లక్షల వరకు ఆరోగ్య బీమా అందించడం జరుగుతుందని, రాబోవు రోజులలో జిల్లాలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. కొత్త రేషన్ కార్డులు కూడా అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పటికే రైతన్నలకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని, రెండు లక్షల పైన రుణమున్న వారికి కూడా రుణమాఫీ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కళాశాలలకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలన్నీ చెల్లించడం జరుగుతుందని, ఎవరైనా కళాశాలలు మూసి వేసే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మిగులు బడ్జెట్ తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం గత పాలకుల వల్ల అప్పుల రాష్ట్ర ంగా మారింది అన్నారు. సమస్యలన్నీ పరిష్కరించుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. బీసీ కులగణాలకు అందరు సహకరించాలని, రాబోవు రోజులలో నిర్వహించబోయే ఎన్నికలలో బీసీలకు మంచి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. అంతకుముందు జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని జిల్లాకు అన్ని రంగాలలో అభివృద్ధి పరచాలని ప్రార్థించుకున్నట్లు మంత్రి తెలిపారు. గ్రంథాలయ చైర్మన్‌కు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా కృష్ణవేణి చౌక్ వద్ద ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ సరిత, మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్. కేశవులు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ సిరాజుద్దీన్, అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డెప్ప స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా పాలనకు శక్తిని ప్రసాదించాలి ..

జోగులాంబ అమ్మవారి మహిమతో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలనకు శక్తి ప్రసాదించి, ప్రజల సమస్యలను పరిష్కరించి సుఖసంతోషాలతో జీవించే విధంగా ప్రభుత్వానికి శక్తి, సామర్థ్యం ఇవ్వాలని ప్రార్థించినట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం కుటుంబ సమేతంగా అలంపూర్ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన మం త్రికి దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం సందర్శించి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర అభిషేకం నిర్వహించారు. అనంతరం జోగులాంబ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు అమ్మవారి ప్రసాదం శేష వస్త్రం బహుకరించి ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడానికి అనుకూల పరిస్థితులు కల్పించి, సమస్యలను పరిష్కరించి, ప్రజలు సంతోషంగా ఉండేలా ప్రభుత్వానికి శక్తిని ఇవ్వాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ ఆలయానికి ఉన్న భక్తి, శక్తి , మహిమకు ప్రాముఖ్యత ఇవ్వడం ద్వారా ప్రజలకు మరింత సౌకర్యంగా ఉండే విధంగా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజలకు సౌకర్యంగా ఉండేందుకు, అందరి సహకారంతో ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి, జోగులాంబ అమ్మవారి సన్నిధిలో ఒక సత్రాన్ని నిర్మించేందుకు స్థలం సేకరించామని, త్వరలో శంఖు స్థాపన చేసి నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని అన్నారు. ప్రతి రోజు సాయంత్రం అమ్మవారి హారతి అనంతరం భక్తులు సులభంగా తిరిగి వెళ్లేందుకు, అలంపూర్ చౌరస్తా వరకు ఆర్టీసీ బస్సులు ప్రతిరోజూ ఏర్పాటు చేయాలని అధికా రులను ఆదేశించారు. అనంతరం పాపనాశనం దేవాలయం దర్శించి, ప్రార్థనలు చేశారు. అంతకుముందు హరిత హోటల్‌లో కలెక్టర్ బీ.ఎం.సంతోష్, ఎస్పీ తోట శ్రీనివాస రావు పుష్పగుచ్ఛం అందజేసి, మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ , ఎస్పీ తోట శ్రీనివాసరావు, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, ఆర్డీఓ రామచందర్, బీసీ సంక్షేమ అధికారి రమేష్ బాబు, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హక్కుల కోసం.. పోరాటాలకు సిద్ధం కావాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు

ఏ.వెంకటస్వామి



నవతెలంగాణ - ధరూర్

సంఘటితంగా ఉంటేనే సమస్యలు పరిష్కారమవుతాయని, హక్కుల కోసం.. పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం ధరూర్ మండలంలోని మన్నాపురం గ్రామంలో హెవి మోటారు వెహికల్ డ్రైవర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండావిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా ఉంటేనే సమస్యల పరిష్కార మవుతాయని, అందుకు గ్రామ గ్రామాన ప్రతి కార్మికుడు సంఘాలు ఏర్పాటు చేసుకొని సంఘ టితమై తమ హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను హరించి కార్మిక వర్గాన్ని బానిసలుగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం, కార్మికులు తమ హక్కుల కోసం ప్రశించిన ప్రతి సందర్భంలో వారి మధ్య విద్వేషాలు సృష్టించి సమస్యలను పక్కదారి పట్టిస్తు న్నారని విమర్శించారు. కార్మిక వర్గం పాలక వర్గ విధానాలను అర్థం చేసుకొని ఐక్యతో వాటిని తిప్పి కొట్టాలని అన్నారు. సంపద సృష్టికి మూలమైన కార్మికులకు సంపద ఫలాలు దక్కకుండా దేశంలో ఉన్న సహజ వనరులను పెట్టుబడి దారులకు దారా దత్తం చేస్తూ కార్మిక వర్గాన్ని శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో దేశంలో ఆర్థిక సమానతలు పెరిగాయని విమర్శించారు. రవాణా రంగ కార్మికులు దశాబ్దాల తరబడి దేశ రవా ణా రంగానికి సేవలు అందించడమే కాకుండా దేశ ఆదాయాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషి స్తున్నా రని, అటువంటి కార్మికులకు ప్రభుత్వాలు ఎలాంటి సంక్షేమ కార్యక్ర మాలు అమలు చేయక పోగా కేంద్ర ప్రభుత్వం ఎంవీ ఆక్ట్ 2020 హిట్ అండ్ రన్ చట్టాన్ని తీసుకువచ్చి రవాణా రంగ కార్మికులను ప్రమాదాలకు బాధ్యులను చేస్తూ వారి కుటుంబాలను రోడ్డుపై వేస్తున్నదని విమర్శించారు. స్థానికంగా ఉన్న డ్రైవర్ లకు ముందుగా ఉపాధి కల్పించాలని, కార్మికులకు పీఎఫ్ , ఈఎస్ఐ సౌక ర్యాన్ని కల్పించడమే కాకుండా ఉద్యోగ భద్రత కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమా ండ్ చేశారు. కార్మికులకు నెలకు రూ. 26 వేల కనీస వేతనంతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రవాణా రంగానికి నష్టం తెచ్చే ఎంవీ యాక్ట్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్మికులకు సీఐటీయూ గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలం గాణ పబ్లిక్ అండ్ ప్రయివేటు రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు , సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ , ధరూర్ మండల సీఐటీయూ కన్వీనర్ మేకల నరసింహులు, మాజీ సర్పంచ్ దర్శెల్లి గ్రామ అధ్యక్ష ,కార్యదర్శులు శీను, కర్రెప్ప, కోశాధికారి రంగన్న, ఉపాధ్యక్షుడు వెంకటేష్ , నాయకులు గోవిందు, తిరుమలేశు , దేవదాసు , ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



బదిలీపై వెళ్లిన విద్యుత్
ఏఈ , లైన్ ఇన్స్ పెక్టర్‌లకు సన్మానం

నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలో బదిలీ అయిన విద్యుత్ శాఖ ఏఈ దుర్గ ప్రసాద్, లైన్ ఇన్స్పెక్టర్‌లు బీ.వెంకట రాములు, లైన్ మెన్ నరేష్, లైన్ మెన్ లు తేజనాయక్, నరేష్‌లను ప్రభుత్వ విద్యుత్ శాఖ లైన్‌మెన్ ఆపరేటర్లు పూలమాల, శాలువాతో సన్మానించి, వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా లైన్ ఇన్స్పెక్టర్ బీ.వెంకట రాములు మాట్లాడుతూ బదిలీపై వెళ్తున్న మమ్మల్ని, సన్మానించిన మల్దకల్ మండల విద్యుత్ శాఖ సిబ్బందిని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. బదిలీపై వెళ్తున్న వారి వివరాలు దుర్గాప్రసాద్ ఏఈ మల్దకల్ నుంచి హైదరాబాద్,బీ.వెంకట రాములు మల్దకల్ నుంచి ధరూర్, నర్సింహులు లైన్ ఇన్సుపెక్టర్ గద్వాల రూరల్ నుంచి మల్దకల్, తేజ నాయక్ లైన్ మెన్ బిజ్వారం హెడ్ క్వార్టర్ నుంచి గద్వాల టౌన్,నరేష్ లైన్ మెన్ పాల్వాయి హెడ్ క్వార్టర్ నుంచి గద్వాల టౌన్, అగు వీరు బదిలీపై వెళ్లారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్ పెక్టర్ పురుషోత్తం, లైన్ మెన్ లు మురళి, మహేష్, శ్రీనివాసులు, అసిస్టెంట్ లైన్ మెన్ ఎస్.రాము, వీరేష్, ఆర్టిజన్ లు దర్శెల్లి, మోహన్, ఆపరేటర్ లు నర్సప్ప, గోపాల్ రెడ్డి, జయ రాము, చందు కాంట్రాక్ట్ రాఘవేంద్ర,రైతులు శేషంపల్లి రాముడు పాల్గొన్నారు.

సద్దలోనిపల్లిలో కుక్కల బెడద

మల్దకల్ : మండలంలోని సద్దాలోనిపల్లి గ్రామంలో ఈమధ్య కాలంలో కుక్కలు వీధులలో స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్న పరిస్థితి నెలకొంది. అంగన్వాడీ చిన్నపిల్లలు, ఈ స్కూలు పోయే విద్యార్థులు, ఇతరత్రా పనులపై బయటకి వెళ్లితే కుక్కలతో భయాందోళనకు గురవుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత అధి కారులు చర్యలు తీసుకొని ఈ కుక్కల బెడద నుంచి కాపాడాలని గ్రామస్తులు కోరారు.



సేంద్రియ ఎరువులపై అవగాహన



నవతెలంగాణ - గట్టు

భవిష్య భారత్ స్వచ్ఛంధ సేవా సంస్థ, ఎల్‌టీఐ మైండ్ ట్రీ ఫౌండేషన్ సహకారంతో మండలంలోని, రాయపురం గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సేంద్రియ పద్ధతిలో మిరప, వరి, వేరుశనగ పంటలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జీవనోపాధి అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయటం వలన పంటలకు అయ్యే ఖర్చును తగ్గించుకొని ,నాటు ఆవు పంచికం, పేడ, ప్రకృతిలో దొరికే వాటితో చెట్ల ఆకులతో మనం మందులను తాయారు చేసుకోవచ్చునని, ఇలా చేయడం వల్ల ముందుగ మన కుటుంబం ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని అ న్నారు. అలాగే వేపనూనె వల్ల కలిగే ఉపయోగాలు వివరించారు. అనంతరం రైతులకు వేపనూనెను 75 శాతం సబ్సిడీతో 38 మంది రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శి ముహమ్మద్ అజీజ్ , భవిష్య భారత్ సిబ్బంది వెంకటేశ్వర్లు, హరికృష్ణ, కమ్యూనిటీ ఆర్గనైజర్ వినోద్, రైతులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.